
RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి
మీకోసం

తెలుగు దినపత్రిక ఎడిటర్: మల్లె నాగిరెడ్డి


-2లో

**నేడు విద్యాసంస్థల బంద్‌కు పిలుపు**
యూనివర్సిటీ పరిధిలో పరీక్షలు వాయిదా


-2లో

**తుంగభద్ర జలాశయానికి వరద**

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 4. సంచిక :313 | శుక్రవారం 24 జూలై 2026 | పేజీలు 8 | వెల: రూ.1.00 | epaper.manasakshi.in


-2లో

### మహానగరం నడిబొడ్డున
# పేదోడికి ఇల్లు ఉండొద్దా

పేదలకు ఇళ్లు కడితే... ఎందుకంత కడుపుమంట?

పదేళ్లు చేయలేనిది కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంటే... విష ప్రచారమా?

కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూముల్లో పేదలకు వాటా ఇస్తే తప్పా?

రూ. 60 లక్షల విలువైన ఇంటిని ఆరు లక్షలకే ఇస్తుంటే బీఆర్ఎస్ కు కడుపుమంట

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలను దగా చేసింది బిఆర్ఎస్ఇండ్ల కేటాయింపులో బడుగు బలహీన వర్గాలకు 50 శాతం రిజర్వేషన్లు

బీఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

# కాళేశ్వరం అవినీతికి
## అండగా రేవంత్ చర్యలు

కెసిఆర్‌ను కాపాడుతున్నది సిఎం రేవంతే

30 నెలలుగా చర్యలు తీసుకోక పోవడంపై అనుమానాలు

నిజామాబాద్ బిజెపి ఎంపీ ధర్మపురి అర్వింద్ విమర్శలు


-2లో



# తెలంగాణ శాసనసభకు ఆధునిక హంగులు



**ఆధునీకరణ పనులు పరిశీలించిన సిఎం రేవంత్**

**నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని ఆదేశం**

హైదరాబాద్: తెలంగాణ శాసనసభ భవనంలో కొనసాగుతున్న మరమ్మతు పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం పరిశీలించారు. ప్రజాస్వామ్యానికి ప్రతీకగా నిలిచిన శాసనసభ ప్రాంగణాన్ని మరింత మెరుగైన మౌలిక సదుపాయాలతో తీర్చిదిద్దే లక్ష్యంతో చేపట్టిన పనుల పురోగతిని ఆయన అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, అద్దంకి దయాకర్, బల్మూర్ వెంకట్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, జైవీర్ రెడ్డి తదితరులు ముఖ్యమంత్రితో కలిసి మరమ్మతు పనులను పరిశీలించారు. పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిర్దేశించిన గడువులోగా అన్ని పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. శాసనసభకు వచ్చే ప్రజాప్రతినిధులు, అధికారులు, సందర్శకులకు మెరుగైన వసతులు కల్పించేలా అన్ని ఏర్పాట్లు ఉండాలని ఆదేశించారు.

సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యానికి ప్రతీక అయిన తెలంగాణ శాసనసభ ప్రాంగణాన్ని మరింత మెరుగైన మౌలిక సదుపాయాలతో తీర్చిదిద్దేందుకు చేపట్టిన పనులు వేగంగా, నాణ్యతతో పూర్తయ్యేలా

అధికారులను ఆదేశించామని తెలిపారు. శాసనసభ భవనం ఆధునిక అవసరాలకు అనుగుణంగా ఉండేలా ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందని ఆయన పేర్కొన్నారు.


-2లో

## కాంగ్రెస్, కమ్యూనిస్టుల జంతర్ మంతర్ రాజకీయాలు

గతంలో లీక్ అయితే కాంగ్రెస్ నేతలు రాజీనామా చేశారా

టెన్త్ లీకేజీలో రేవంత్ రెడ్డి ఎందుకు రాజీనామా చేయలేదు

కేంద్రమంత్రి మంత్రి కిషన్ రెడ్డి మండిపాటు

### గ్లోబరీనా ముమ్మాటికీ
# కేటీఆర్ బినామీ సంస్థ

సర్ ప్రక్రియలో ఎస్సీఎస్టీ, ఓట్లు తొలగించే కుట్ర

అందుకే అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నాం

ఓటు లేకపోతే పథకాలు పోతాయని హెచ్చరిక

మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి

గ్లోబరీనా తప్పిదాల వల్ల 27 మంది బలి

పేరు మార్చుకుని పరీక్షల కాంట్రాక్ట్ పొందింది గ్లోబరీనా తప్పిదాలకు కెటిఆర్ క్షమాపణలు చెప్పాలి ధర్మేంద్ర రాజీనామాను బిఆర్ఎస్ ఎందుకు డిమాండ్ చేయదు బిఆర్ఎస్, బిజెపిలు రెండూ ఒక్కటే


2లో..


2లో..

# సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ లీగల్ నోటీసులు

గ్లోబరినా తో మీరెందుకు ఒప్పందం చేసుకున్నారు

పగలు కాంగ్రెస్, రాత్రి బిజెపితో రేవంత్ సావాసం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు


-2లో

## నేటి తరానికి తగ్గుతున్న ఓపిక

హనీమూన్ మర్డర్ ఘటనే నిదర్శనం

సోనమ్ బెయిల్ రద్దు చేసిన

# నేడు దేశవ్యాప్త ఆందోళనలు

**కాక్రోచ్ జనతా పార్టీ పిలుపు**

**శాంతియుతంగా నిరసనలు తెలపాలని సూచన**

ఇక నీట్ ఉదంతంపై విచారణ కోసం కేంద్రం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. ఇదిలావుంటే సీజేపీ ఆందోళనల నేపథ్యంలో న్యూఢిల్లీ ట్రేడర్స్ అసోసియేషన్ (ఎన్‌డీటీఏ) కీలక నిర్ణయం తీసుకుంది.


2లో..




# పార్లమెంటులో ప్రతిష్టంభన

నీట్ లీకేజీపై చర్చపై కుదరని ఏకాభిప్రాయం

ధర్మేంద్ర రాజీనామా చేయాల్సిందేనని పట్టు

విపక్షాల పట్టుతో పార్లమెంట్ నేటికి వాయిదా

పార్లమెంట్ వెలుపల పరస్పర నినాదాలు

నీట్‌పై చర్చ నుంచి తప్పించుకోవాలని ప్రతిపక్షాలు చూస్తున్నాయని ఆరోపించారు. చర్చ ముందు షరతులు పెట్టడం భావ్యం కాదని అన్నారు. ఈ అంశంపై తన వాదన వినిపించే హక్కు ప్రభుత్వానికి కూడా ఉంటుందని అన్నారు. ఇదిలావుంటే పార్లమెంట్ వెలుపల విపక్షాలు, బిజెపిలు పరస్పర ఆందోళనలకు దిగారు.

2లో..

## విద్యార్థులతో కాంగ్రెస్, ఆప్‌లు రాజకీయం

న్యూఢిల్లీ: పార్లమెంట్‌లో నీట్ ప్రశ్నాపత్రం లీక్ సహా అన్ని అంశాలపై చర్చించేందుకు కేంద్రప్రభుత్వం సిద్ధంగా ఉందని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ స్పష్టం చేశారు. గురువారం న్యూఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ సజావుగా జరగనివ్వ కుండా ప్రజాధనాన్ని దుర్వినియోగం అయ్యేలా వ్యవహరిస్తున్నారంటూ ఎంపీ రాహుల్‌గాంధీతోపాటు కాంగ్రెస్ పార్టీపై ఆయన మండిపడ్డారు. నీట్ పేపర్ లీక్ కేసులో ఇప్పటికే 17 మందిని అరెస్ట్ చేశారని గుర్తు చేశారు. విద్యార్థుల జీవితంతో చెలగాటం ఆడిన వారిని ఎవరిని ఉపేక్షించమని ఎంపీ లక్ష్మణ్ పేర్కొన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా నిందితులను కఠినంగా శిక్షిస్తామని అన్నారు. పేపర్ లీకు తరహా ఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని కేంద్రం స్పష్టం చేసినా.. రాద్ధాంతం చేస్తున్నారంటూ ప్రతిపక్ష పార్టీలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పూర్తి బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారంటూ లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై నిప్పులు చెరిగారు. విద్యార్థులతో కాంగ్రెస్, ఆప్‌లు రాజకీయం చేస్తున్నాయని ఎంపీ లక్ష్మణ్ ఆరోపించారు. పార్లమెంట్ సజావుగా సాగేందుకు సహకరించాలని ప్రతిపక్షాలకు ఆయన సూచించారు. ప్రజలకు సంబంధించిన కీలక అంశాలపై సభలో నిర్మాణాత్మక చర్చలు జరగాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షిస్తూ పార్లమెంట్‌ను సమర్థవంతంగా నిర్వహించడం ప్రతి రాజకీయ పార్టీ బాధ్యత అని కె. లక్ష్మణ్ వెల్లడించారు.

## తుంగభద్ర జలాశయానికి వరద

అనంతపురం: తుంగభద్ర జలాశయానికి వరద పెరిగింది. ఎగువ ప్రాంతాల్లో మళ్లీ వర్షాలు కురవడంతో 13,800 క్యూసెక్కుల వరద వస్తోంది. డ్యాంలో నీటి నిల్వలు 1603.54 అడుగుల వద్ద 26.454 టీఎంసీలకు చేరాయి. వరద మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. వారం రోజులుగా ఇన్‌ఎ÷–లో 1000 క్యూసెక్కులకు పడిపోవడంతో సర్వత్రా ఆందోళన నెలకొంది. తాజా వర్షాలు ఊరటనిస్తున్నాయి. అయితే సమృద్ధిగా వర్షాలు కరిస్తేనే తుంగభద్రకు నీరు చేరుతుందని అధికారులు తెలిపారు.

### కాళేశ్వరం అవినీతికి అండగా రేవంత్ చర్యలు

న్యూఢిల్లీ: కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై ఈ 30 నెలలుగా సీఎం రేవంత్ రెడ్డి ఏం చేశారని నిజామాబాద్ బిజెపి ఎంపీ ధర్మపురి అర్వింద్ సందేహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం సీబీఐ విచారణకు ఎందుకు ఇవ్వలేదని తెలంగాణ సీఎంను ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు. గురువారం న్యూఢిల్లీలో బీజేపీ ఎంపీ మాట్లాడుతూ.. రూ.30 వేల కోట్ల విలువైన పనులు జరిగిన తర్వాత ఎన్డీఎస్ఏ దగ్గరకు వచ్చారని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో రూ. లక్ష కోట్లు నీళ్లలో పోయాయని కేంద్ర జలశక్తి మంత్రి పార్లమెంట్‌లో చెప్పారని గుర్తు చేశారు. రూ. లక్ష కోట్లు ముంచిన
కేసీఆర్‌ను రేవంత్ రెడ్డి కాపాడుతున్నాడని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కేసీఆర్, కేటీఆర్ దోచుకున్న పైసలను ప్రస్తుతం వారి నుంచి సీఎం రేవంత్ దోచుకుంటున్నారా? అని అనుమానం వ్యక్తం చేశారు. కేసీఆర్ కుటుంబం వద్ద సీఎం రేవంత్ రెడ్డి ఎంత తీసుకున్నాడు.. ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి ఎంత ఇచ్చాడని ఎంపీ ధర్మపురి అర్వింద్ ప్రశ్నించారు. తెలంగాణలో సాగు, తాగు, థర్మల్ పవర్ ప్లాంట్లకు నీరు అందడం లేదని అరవింద్ ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రజల సంపద లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టును ఏం చేద్దామను కుంటున్నారని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో అవినీతి చేసినవారు, ప్రస్తుతం కాపాడే వ్యక్తి బాగానే ఉన్నారని వ్యంగ్యంగా అన్నారు. కానీ మధ్యలో రైతులను ఎందుకు ఇబ్బంది పెడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. 2023లోనే కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చిందని వివరించారు. 2019లోనే మూడు బ్యారేజీల వద్ద పనులు ప్రారంభించిన వెంటనే పగుళ్లు వచ్చాయని పేర్కొందని తెలిపారు. 2023, అక్టోబర్‌లో మేడిగడ్డ బ్యారేజీ వద్ద పిల్లర్లు ఇసుక కారణంగా కుంగిపోయాయని ఎన్డీఎస్ఏ వివరించిందని అన్నారు. డీపీఆర్ అనుమతులు లేకుండానే కాళేశ్వరం నిర్మించారని విమర్శించారు. ఈ బ్యారేజీలను ముందస్తు ప్రణాళిక ప్రకారం కాకుండా వేరే చోట నిర్మించారని ఆరోపించారు. కాంట్రాక్టర్లకు కమీషన్లు ఇవ్వాలనే ఆతృతతో ఆగం ఆగంగా నిర్మించారని తెలిపారు. డిజైన్లు ఎందుకు మార్చారు.. అందుకు సంబంధించిన ౹÷ళ్లు అడిగితే జవాబు ఇవ్వలేదని బీజేపీ ఎంపీ మండిపడ్డారు. అన్నారం, సుందిళ్ల కూడా మేడిగడ్డ మాదిరిగానే ఉన్నాయని అన్నారు. మూడు బ్యారేజీలను పూర్తిగా పరిశీలించి, అవసరమైన చోట తిరిగి రిపేర్లు చేయాలని ఎన్డీఎస్ఏ సూచించిందని వివరించారు.

# నేటి తరానికి తగ్గుతున్న ఓపిక

న్యూఢిల్లీ: సమాజం అనేక మార్పులకు లోనవుతున్న కారణంగా హనీమూన్ మర్డర్ లాంటి ఘటనలు వెలుగు చూస్తున్నాయని సుప్రీం కోర్టు తాజాగా వ్యాఖ్యానించింది. గతేడాది హనీమూన్ సందర్భంగా భర్తను హత్య చేసిన సోనమ్ రఘువంశీ బెయిల్‌పై విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు ఈ వ్యాఖ్యలను చేసింది. ఈ కేసులో జస్టిస్ ఎం. ఎం సుందరేశ్, జస్టిస్ పీబీ వరాలె ధర్మాసనం సోనమ్ బెయిల్‌ను రద్దు చేసింది. ఆమె మూడు వారాల్లో లొంగిపోవాలని ఆదేశించింది. ఈ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. మారుతున్న సమాజంలో ఇలాంటి కేసులు వెలుగు చూస్తున్నాయి. నేటి తరానికి ఓపిక తక్కువ. సమస్యలకు తక్షణ పరిష్కారాలు కావాలని వారు కోరుకుంటున్నారు. వ్యక్తిగత చట్టాలకు సంబంధించిన పలు కేసులు భవిష్యత్తులో కోర్టుల ముందుకు వస్తాయని జస్టిస్ సుందరేశ్ అన్నారు. ఇక ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనలర్ తుషార్ మెహతా తన వాదనలు వినిపిస్తూ సమాజిక మాధ్యమాల ద్వారా ప్రస్తుత తరానికి అధిక సమాచారం అందుబాటులో ఉందని అన్నారు. కానీ జ్ఞానం మాత్రం లేదని వ్యాఖ్యానించారు. వాట్సాప్‌లో షేర్ చేస్తున్న సమాచారమే జ్ఞానంగా చెలామణీ అవుతోందని జస్టస్ వరాలె ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. 'హనీమూన్‌కు వెళ్లే భర్త తన వెంట బాడీగార్డులను కూడా తీసుకెళ్లినట్టు చెప్పే కామెడీ రీల్స్ వస్తున్నాయి. భార్యాభర్తల మధ్య ఒకప్పుడున్న పరస్పర విశ్వాసం క్రమంగా తగ్గిపోతోంది. గతంలో ఇలాంటి సందర్భాల్లో ఉమ్మడి కుటుంబాలు భార్యాభర్తల సమస్యలను మెరుగ్గా పరిష్కరించేవి' అని సొలిసిటర్ జనరల్ మెహతా చెప్పారు.
ఇందుకు ధర్మాసనం స్పందిస్తూ.. 'మీరు ఉమ్మడి కుటుంబంలోని వారైతే అసంతృప్తిని ఎదుర్కోవడం, సర్దుకుపోవడం అలవాటు అవుతుంది. చిన్న కుటుంబాల్లోని వారు ఏదైనా తక్కువైతే మారాం చేస్తారు' అని వ్యాఖ్యానించింది. చిన్న కుటుంబాల కారణంగా జనాల్లో డిప్రెషన్ పెరుగుతోందన్న నివేదికలు కూడా ఉన్నాయని మెహతా చెప్పారు.

# గ్లోబరీనా ముమ్మాటికీకేటీఆర్ బినామీ సంస్థ



హైదరాబాద్: గ్లోబరీనా ముమ్మాటికీ కేటీఆర్ బినామీ సంస్థ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోమారు ఆరోపించారు. గురువారం మీడియాతో నిర్వహించి చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. గ్లోబరీనా తప్పిదాల వల్ల 27 మంది చనిపోయారని.. ఆ సంస్థ పేరు మార్చుకొని పరీక్షల కాంట్రాక్టు పొందిందని వ్యాఖ్యానించారు. వీటి ఆధారంగానే నీట్ కుంభకోణం జరిగిందన్నారు. గ్లోబరీనా తప్పిదాలపై కేటీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అమరవీరుల స్తూపం వద్ద కేటీఆర్ ముక్కు నేలకు రాయాలన్నారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ విషయంలో బీఆర్ఎస్ ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేత కేటీఆర్, బీజేపీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.కేటీఆర్ బర్త్ డే పై సీఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'కేటీఆర్ పుట్టిన రోజు దావత్ ఇస్తాడో అడగాలి. కేటీఆర్ ఇచ్చే దావత్ నేను తీసుకోలేనేమో. ఆయనవి అన్నీ వేరే పార్టీలు' అంటూ సెటైర్ విసిరారు. హరీశ్ గొప్పవాడైతే మంత్రి పదవి నుంచి ఎందుకు తీసేశారని ప్రశ్నించారు. అతి తెలివి తేటలతో ఏదిపడితే అది మాట్లాడతానంటే నడవదని హరీశ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు కన్నెపెల్లి పంపు హౌజ్ గురించి మాట్లాడుతున్నారని... మేడిగడ్డ గురించి ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. మేడిగడ్డ గురించి మాట్లాడితే ప్రజలు చెప్పుతో కొడతారని మండిపడ్డారు. మేడిగడ్డ కట్టింది, కూల్చింది బీఆర్ఎస్ వాళ్లే అని వ్యాఖ్యానించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియ అయిపోయే వరకూ ఎమ్మెల్యేలను గ్రామాల్లోనే ఉండమని చెప్పానని ముఖ్యమంత్రి అన్నారు. సర్ నాయకులకు సంబంధించింది కాదని, ప్రజలకు సంబంధించిందని స్పష్టం చేశారు. 'తెలిసీ తెలియక నాకు రెండు ఓట్లు ఉన్నాయని అంటున్నారు. కలెక్టర్ అనుమతి తీసుకొని నా గ్రామంలో ఉన్న ఓటును కొడంగల్‌కు మార్చుకున్నాను. గతంలో కొడంగల్ ప్రాంతం కర్ణాటకలోని జిల్లాలో ఉండేది. భాషా ప్రయుక్త రాష్ట్రాలు చేసినప్పుడు కొడంగల్ పాలమూరులోకి వచ్చిందని చెప్పారు. బీజేపీ కుట్రపూరితంగా ఓట్లను తొలగించే అవకాశముందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. గ్రామీణ ప్రాంతంలో అమాయకుల ఓట్లు పోయే అవకాశముందన్నారు. సర్ ఉద్దేశం ప్రక్షాళన అని.. కుట్ర పూరితంగా సర్‌ను వాడుతున్నారని ఆరోపించారు. సర్ పట్ల జాగ్రత్తగా ఉండాల్సిందే అని చెప్పుకొచ్చారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓట్లు పోతే.. కాంగ్రెస్ ఓట్లు పోయినట్టే అని అన్నారు. అవగాహన లేకపోవడం, సరైన సమయంలో స్పందించకపోవడం వల్ల ఓట్లు పోయే అవకాశముందన్నారు. 'ఓటుహక్కు లేకపోతే పథకాలు పోతాయి.. ఓటుహక్కు లేకపోతే ఆధార్ పోతుంది. ఓటుహక్కు లేకపోతే గుర్తింపే ఉండదు... ఓటుహక్కు లేకపోతే సంక్షేమం రాదు' అని అన్నారు.
బీజేపీలో అంతర్గత కలహాలు ఉన్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. బీజేపీ నాయకులకు ఒకరంటే ఒకరికి పడదన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓట్లు ఎక్కడుంటాయో బీజేపీకి తెలుసని వెల్లడించారు. చిన్నచిన్న కారణాలతో ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు 5 లక్షలు ఇవ్వాలని డిసైడ్ అయిందని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు.. బ్రోకర్లకు అమ్ముకొని దళారీ వ్యవస్థ తెచ్చారని మండిపడ్డారు. 'మేం ఏం చేస్తున్నామో అదే చెప్తున్నాం' అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 70 శాతం ఎస్ఐఆర్ పూర్తయిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రక్షాళన పేరుతో ఓట్లు తొలగించే అవకాశం ఉందని.. అలా జరగకుండా ఉండేందుకు బీఎల్‌వోలను పెట్టామన్నారు. ఓట్లు లేకుంటే ప్రభుత్వ
పథకాలు ఎలా వస్తాయని సీఎం ప్రశ్నించారు. గతంలో జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న ఆంధ్ర ఓట్లన్నీ తొలగించారు. కాంగ్రెస్ పార్టీ కోర్టుకు వెళితే.. జీహెచ్ఎంసీ కమిషనర్‌పై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. హైడ్రా బాగా పనిచేస్తోంది.. చాలా ఆస్తులు స్వాధీనం చేసుకుంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యతకు తిలోదకాలు ఇచ్చారు. ఆ ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతికి పాల్పడినందుకే హరీశ్‌రావుకు కొన్నాళ్లు మంత్రి పదవి ఇవ్వకుండా కేసీఆర్ పక్కన పెట్టారు. గత ప్రభుత్వంలో ఇంటర్ పేపర్ల మూల్యాంకనంలో జరిగిన తప్పిదాలతో 27 మంది విద్యార్థులు బలయ్యారు. గ్లోబరీనా సంస్థ విషయంలో కేటీఆర్ నిజాయతీ నిరూపించుకోవాలన్నారు. విద్యార్థుల మృతికి కారణమైన ఆయన క్షమాపణ చెప్పాలి. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు బీఆర్ఎస్ ఎందుకు డిమాండ్ చేయలేదని అన్నారు. పేదలకు ఇచ్చే ఇళ్లను బీఆర్ఎస్ నేతలు దళారులకు అమ్ముకున్నారు. జన్వాడ ఫాంహౌస్ భూములపై కేటీఆర్ విచారణ కోరాలి. మేం అధికారంలోకి వచ్చాకే ఇందిరాపార్కు వద్ద ధర్నా చౌక్‌ను తిరిగి ఓపెన్ చేశాం. నాడు వాళ్లు మూసిన ధర్నా చౌక్‌లోనే కేటీఆర్ ధర్నా చేస్తామంటున్నారని రేవంత్ వ్యాఖ్యానించారు.

# నేడు దేశవ్యాప్త ఆందోళనలు



న్యూఢిల్లీ:నీట్ పేపర్ లీక్‌కు కేంద్రం బాధ్యత వహించాలంటూ ఉద్యమిస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) 24న శుక్రవారం దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చింది. ఇటీవలి జంతర్‌మంతర్–పార్లమెంటు ర్యాలీ సందర్భంగా యువతపై పోలీసుల కర్కశత్వాన్ని వ్యతిరేకిస్తూ ఈ నిరసనకు పిలుపునిచ్చినట్టు తెలిపింది. ఈ కార్యక్రమానికి కావాల్సిన అనుమతులు, ఇతర ఏర్పాట్లకు సిద్ధం కావాలని యువతను కోరింది. శాంతియుతంగానే నిరసనలు ఉండాలని కూడా సూచించింది. పేపర్ లీక్ అంశంపై చర్చకు తాము సిద్ధమని కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో కాక్రోచ్ జనతా పార్టీ మరో నిరసన కార్యక్రమానికి సిద్ధం కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ నిరసన కార్యక్రమానికి కావాల్సిన అనుమతులు పొందేందుకు, ఏర్పాట్లు చేసేందుకు విద్యార్థి సంఘాలు, యూత్ ఆర్గనైజేషన్లు కలిసి పనిచేయాలని సీజేపీ పిలుపునిచ్చింది. నీట్ పేపర్ లీక్ అంశంలో సీజేపీ డిమాండ్స్ గురించి ఈ నిరసనల్లో బహిరంగంగా చదవాలని పేర్కొంది. బాధితులకు సంఘీభావంగా ఇంక్విలాబ్ జిందాబాద్, భారత్ మాతాకీ జై వంటి నినాదాలు చేయాలని కూడా సూచించింది. నిరసనల్లో కేవలం సానుకూల నినాదాలను మాత్రమే చేయాలని చెప్పింది. ఎలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయొద్దని పేర్కొంది. నిరసనకు అనుమతి ఉన్న ప్రాంతాలకే పరిమితం కావాలని, ట్రాఫిక్‌కు ఆటంకాలు లేకుండా చూసుకోవాలని సూచించింది. రెచ్చగొట్టే చర్యలకు స్పందించవద్దని కూడా పేర్కొంది. ఇక నీట్ ఉదంతంపై విచారణ కోసం కేంద్రం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. ఇదిలావుంటే సీజేపీ ఆందోళనల నేపథ్యంలో న్యూఢిల్లీ ట్రేడర్స్ అసోసియేషన్ (ఎన్‌డీటీఏ) కీలక నిర్ణయం తీసుకుంది. ఆందోళనల తీవ్రత అధికంగా ఉన్న కన్నాట్ ప్లేస్ ప్రాంతంలో గురువారం సాయంత్రం 6:30కే దుకాణాలు, కార్యాలయాలు మూసివేయాలని ఆదేశాలు జారీ చేసింది. అందుకు యజమానులు సహకరించాలని కోరింది. ఎన్‌డీటీఏ ఆదేశాలను ఆమ్‌ఆద్మీపార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఎక్స్‌లో పోస్టు చేశారు. సాయంత్రం 6:30 గంటలకే దుకాణాలు మూసేయమనడం, జంతర్‌మంతర్ వద్ద పోలీసులను మోహరించడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులపై కేంద్రం మరోసారి బలప్రయోగం చేయాలని చూస్తోందని ఆరోపించారు.

## కాంగ్రెస్, కమ్యూనిస్టుల జంతర్ మంతర్ రాజకీయాలు



న్యూఢిల్లీ: జంతర్ మంతర్‌లో జరుగుతున్న విద్యార్థుల ఆందోళనలు పట్టుకుని కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీల నేతలు రాజకీయాలు చేస్తున్నారని కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నుకున్న ప్రభుత్వాలను కూల్చాలని చూస్తున్నారంటూ ప్రతిపక్ష పార్టీలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో పేపర్లు లీక్ అయినప్పుడు కాంగ్రెస్‌లోని నేతలు ఏ రోజైన రాజీనామా చేశారా? అని ఆ పార్టీ నేతలను నిలదీశారు. యూపీఏ హయాంలో ప్రశ్న పత్రాలు లీక్ అయ్యాయనే విషయాన్ని గుర్తు ఉంచుకోవాలని ఆ పార్టీ నేతలకు కేంద్ర మంత్రి ఈ సందర్భంగా సూచించారు. దేశ రాజధాని న్యూఢిల్లీలోని జంతర్ మంతర్‌తోపాటు రాష్ట్రాల్లో జరుగుతున్న సంఘటనలు దురదృష్టకరమని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ సంఘటనలు రాజకీయ ప్రేరేపితమైనవని అభివర్ణించారు. గురువారం న్యూఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. గతంలో షాహిన్‌బాగ్‌లో ఆందోళనలు చేసిన నిరసనకారులు దీని వెనుక ఉన్నట్లు అనిపిస్తుందని అన్నారు. నీట్ పేపర్ లీక్ చేసిన వారిని అరెస్ట్ చేసి కేంద్ర ప్రభుత్వం జైలులో పెట్టిందని తెలిపారు. విద్యార్థులకు నష్టం జరగ వద్దని మరోసారి నీట్ పరీక్షను నిర్వహించామని వివరించారు. పేపర్ లీక్‌పై 2024 చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కేంద్రాన్ని ప్రశ్నించే హక్కు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఉందా? అని బల్లగుద్దీ ప్రశ్నించారు. ఏ ముఖం పెట్టుకొని ప్రధాని ఇంటి ముందు ధర్నా చేస్తున్నారంటూ కాంగ్రెస్ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. ఫాస్ట్ ట్రాక్ ద్వారా చట్టాన్ని మరింత కఠినం చేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పదో తరగతి పేపర్ లీక్ అయిందని అన్నారు. మరి ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి రాజీనామా ఎందుకు చేయలేదని ఆ పార్టీ నేతలను ఆయన నిలదీశారు. చలో రాజ్ భవన్ కార్యక్రమం నిర్వహించే సత్తా మీకు ఎక్కడిదంటూ తెలంగాణలోని అధికార పార్టీ నేతల తీరును ఆయన ఎండగట్టారు. విద్యార్థులపై ప్రేమ లేదంటూ కాంగ్రెస్ పార్టీ నేతలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నిప్పులు చెరిగారు.

## మహానగరం నడిబొడ్డున పేదోడికి ఇల్లు ఉండొద్దా



హైదరాబాద్: హైదరాబాద్ మహానగరం నడిబొడ్డులో పేదలకు గౌరవ ప్రదమైన సొంతింటిని అందించాలనే ప్రజా ప్రభుత్వ సంకల్పాన్ని చూసి బీఆర్ఎస్ నాయకత్వం తీవ్ర అసహనానికి గురవుతోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార,పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. నిరుపేదలు నివసిస్తున్న ప్రాంతంలోనే వారి సొంతింటి కలను నెరవేర్చడానికి నియోజకవర్గాన్ని యూనిట్ గా తీసుకొని వారు నివసిస్తున్న ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తున్నామని అన్నారు. ఈ ఇళ్ల కోసం స్థానికంగా అందుబాటులో ఉన్న మీ సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు. అదేవిధంగా మీసేవ వాట్సాప్ నెంబర్ (8096958096), వెబ్‌సైట్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. గురువారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్లు, దరఖాస్తులు తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. సమీక్ష అనంతరం మంత్రి మాట్లాడుతూ పదేళ్ల పాలనలో వారు చేయలేని పనిని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంటే ప్రజలను తప్పుదోవ పట్టించేలా విష ప్రచారాలతో రాజకీయ లబ్దిపొందాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో పేదల సొంతింటి కలను నెరవేర్చలేక పోయింది. నగరంలోనే పుట్టి పెరిగి అక్కడే జీవిస్తున్న నిరుపేద కుటుంబాలకు నగర నడిబొడ్డులో సొంతింటిని సమకూర్చవలసిన బాధ్యతను విస్మరించి, వారిని నగరానికి దూరంగా నెట్టివేసింది. ఉద్యోగాలు, ఉపాధి, పిల్లల చదువులు, వైద్య సౌకర్యాలకు దూరంగా 30?40 కిలోమీటర్ల దూరంలో కనీస వసతులు కల్పించకుండా అరకొరగా ఇళ్లను నిర్మించి అదే పేదల సంక్షేమమని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ప్రజా ప్రభుత్వం పేదోడు కూడా హైదరాబాద్ నడిబొడ్డులోనే గౌరవంగా జీవించాలనే భావనతో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రభుత్వ భూములను ప్రజల సంక్షేమం కోసం వినియోగిస్తూ పేదలకు శాశ్వత భరోసా కల్పించే చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంటే దానిపైనా బీఆర్ఎస్ విషప్రచారం చేస్తోంది.

# సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ లీగల్ నోటీసులు



హైదరాబాద్: 2019 ఇంటర్ ఫలితాల్లో కేటీఆర్ బినామీ సంస్థ గ్లోబరీనా అవకతవకలకు పాల్పడిందని సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో మండి పడ్డారు. ముఖ్యమంత్రి హోదాకు తగిన విధంగా ఒక్కసారైనా వ్యవహరించాలని సూచించారు. పేపర్ లీక్ వంటి అత్యంత దురదృష్టకర ఘటనను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తూ తప్పుడు ప్రచారం చేయడం ముఖ్యమంత్రి పదవికే మచ్చ తెచ్చే చర్య అని ఆయన ఆరోపించారు. గ్లోబరీనా సంస్థతో బీఆర్ఎస్‌కు, తన కుటుంబానికి లేదా తనకు ఎలాంటి సంబంధం లేదని కేటీఆర్ మరోసారి స్పష్టం చేశారు. ఈ విషయంలో చేసిన ఆరోపణలపై క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో న్యాయపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు. దీనికి సంబంధించి తమ న్యాయ బృందం త్వరలోనే ముఖ్యమంత్రికి లీగల్ నోటీసు పంపనున్నట్లు వెల్లడించారు. అలాగే, ముఖ్యమంత్రి తరచూ తనపై అసభ్యకరమైన, ఆధారరహిత ఆరోపణలు చేస్తున్నప్పటికీ వాటికి తాను ఎక్కువగా స్పందించలేదని కేటీఆర్ పేర్కొన్నారు.
తన మౌనం ఆరోపణలను అంగీకరించినట్లు కాదని, నిరాధార విమర్శల స్థాయికి దిగజారి వాదించడం తనకు ఇష్టం లేదని వ్యాఖ్యానించారు.

# పార్లమెంటులో ప్రతిష్టంభన



న్యూఢిల్లీ: పార్లమెంటులో ప్రతిష్ఠంభన కొనసాగుతోంది. గురువారం ప్రారంభమైన రెండు నిముషాలకే ఉభయసభలు తొలుత 12గంటలకు వాయిదా పడ్డాయి. అనంతరం సమావేశమైనా సభలు సాగలేదు. ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామా చేస్తేనే చర్చకు అంగీకరిస్తామని రాజ్యసభలో మల్లికార్జున ఖర్గే తెగేసి చెప్పారు. నీట్ పేపర్ లీక్ అంశంపై ప్రతిపక్షాల నిరసనల నడుమ లోక్‌సభ నేటికి వాయిదా పడింది. రాజ్యసభను కూడా మధ్యాహ్నం మూడు గంటల వరకూ వాయిదా పడింది. నీట్ పేపర్ లీక్ ఉదంతానికి ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని లోక్‌సభ ప్రారంభం కాగానే ప్రతిపక్షాలు డిమాండ్ చేయడం ప్రారంభించాయి. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందేనని పట్టుబట్టాయి. ఈ క్రమంలో సభ పలుమార్లు వాయిదా పడింది. పేపర్ లీక్ జరిగినట్టు ప్రభుత్వం అంగీకరిస్తే వెంటనే విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ డిమాండ్ చేశారు.
రూల్ 267 కింద చర్చ చేపట్టాలని కోరుతుంటే ప్రభుత్వం అంగీకరించట్లేదని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీని కేంద్రం అవమానించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తరువాతే తాము ఏ చర్చకైనా సిద్ధమని స్పష్టం చేశారు. ప్రతిపక్షాల తీరుపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మండిపడ్డారు. నీట్‌పై చర్చ నుంచి తప్పించుకోవాలని ప్రతిపక్షాలు చూస్తున్నాయని ఆరోపించారు. చర్చ ముందు షరతులు పెట్టడం భావ్యం కాదని అన్నారు. ఈ అంశంపై తన వాదన వినిపించే హక్కు ప్రభుత్వానికి కూడా ఉంటుందని అన్నారు. ఇదిలావుంటే పార్లమెంట్ వెలుపల విపక్షాలు, బిజెపిలు పరస్పర ఆందోళనలకు దిగారు. నిరసలనతో హోరెత్తించారు. కాంగ్రెస్ ఇండియా కూటమి ఒకవైపు, ఎన్‌డిఎ నేతలు మరో వైపు నిలబడి నినాదాలు చేశారు.

# నేడు విద్యాసంస్థల బంద్‌కు పిలుపు

**యూనివర్సిటీ పరిధిలో పరీక్షలు వాయిదా**

హైదరాబాద్: తెలంగాణ వ్యాప్తంగా ఈ నెల 24న శుక్రవారం విద్యాసంస్థల బంద్‌కు పలు విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఉస్మానియా యూనివర్సిటీ (ఓయూ), జేఎన్‌టీయూ, తెలంగాణ విశ్వవిద్యాలయం (టీయూ) పరిధిలో నిర్వహించే పరీక్షలు వాయిదా పడ్డాయి. ఈ మేరకు ఆయా వర్సిటీలు ప్రకటించాయి. అనుబంధ కళాశాలల్లో జరగాల్సిన అన్ని పరీక్షలను వాయిదా వేస్తున్నామని.. త్వరలో కొత్త తేదీని ప్రకటిస్తామని ఓయూ, జేఎన్‌టీయూ, టీయూ తెలిపాయి. ఈ మేరకు అనుబంధ కళాశాలలకు సమాచారం ఇచ్చినట్లు వెల్లడించాయి. నీట్ పేపర్ లీకేజీ దోషులను శిక్షించడంతో పాటు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ పలు విద్యార్థి సంఘాలు 24న బంద్‌కు పిలుపునిచ్చాయి.



# సోయాబీన్‌లో అధిక యూరియా వాడకం వద్దు

కంగ్టి, జులై 23, మన సాక్షి :-



సోయాబీన్ పంటలో అధికంగా యూరియా వాడటం వల్ల దిగుబడులు తగ్గడమే కాకుండా తెగుళ్ల ఉధృతి పెరుగుతుందని, ప్రకృతి సిద్ధంగా లభించే నత్రజనిని వినియోగించుకోవాలని వ్యవసాయ విస్తీర్ణాధికారి సంతోష్ రైతులకు సూచించారు. కంగ్టి మండల భీంరా గ్రామంలో నిర్వహించిన క్షేత్రస్థాయి పరిశీలన, రైతులకు అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులను నేరుగా సోయాబీన్ పొలంలోకి తీసుకెళ్లి, మొక్కలను పెకిలించి వేర్లపై ఉన్న రైజోబియం వేరు బొడిపెలను ప్రత్యక్షంగా చూపించి రైతులకు వివరించారు. సోయాబీన్ పంట వేర్లలో ఉండే బాక్టీరియా గాలిలోని నత్రజనిని గ్రహించి మొక్కకు ఉచితంగా అందిస్తుంది. వేరు బొడిపెను తుంచి చూసినప్పుడు లోపల గులాబీ రంగు ఉంటే ఆ బాక్టీరియా చురుగ్గా పనిచేస్తున్నట్లు అర్థం, పంటకు కావలసిన 70-80 శాతం నత్రజనిని, ఈ బొడిపెలే స్వయంగా తయారు చేస్తాయి. ఈ సమయంలో రైతులు పైపాటుగా అనవసరంగా యూరియా బస్తాలు చల్లితే, వేరు బొడిపెలు పని చేయడం మానేస్తాయి. అంతేకాకుండా మొక్క దట్టంగా పెరిగి పూత, కాయల సంఖ్య తగ్గిపోతుంది. ఆకులు లేతగా మారి పురుగులు, తెగుళ్లు ఎక్కువగా ఆశిస్తాయి. కాబట్టి యూరియా వాడకాన్ని తగ్గించి, పూత దశలో ఆకుల ద్వారా, అమినో యాసిడ్స్ మరియు నానో డిఏపి వంటి పోషకాలను పిచికారీ చేసుకుంటే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించవచ్చు అన్నారు.

# పేదల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుంది

వెల్దండ జూలై 23 మన సాక్షి



: పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. హైదరాబాదులోని తన నివాసంలో గురువారం వెల్దండ మండలం చెర్కూర్ గ్రామానికి చెందిన జాల యాదమ్మకు రూ. 60 వేలు, రాగాయిపల్లి రామస్వామికి రూ. 41 వేల చొప్పున మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బాధితులకు అందజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈ పథకంతో పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు హరికిషన్ నాయక్, సర్పంచ్ గన్యా నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రాజశేఖర్, కృష్ణ, పలువురు ప్రజా ప్రతినిధులు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మల్లేష్ కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత

సంస్థాన్ నారాయణపురం,జులై23,మన సాక్షి:



సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామానికి చెందిన మంచాల మల్లేష్ గత పది రోజుల క్రితం అనారోగ్య కారణంతో మరణించడం జరిగింది. గురువారం వారి దశదిన కర్మకు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బెల్లంకొండ నరసింహా గౌడ్ 50 కేజీల బియ్యం అందజేయడం జరిగింది. మల్లేష్ మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ సంతాపం ప్రకటించారు. అనంతరం వారు కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ భవిష్యత్తులో మీకు ఏ ఆపద వచ్చిన బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గడ్డం పెంటయ్య,మంచాల ఐలయ్య,మంచాల కృష్ణ మంచాల చంద్రం,తండ యాదయ్య,కొండూరు నరసింహ, లోడే పక్కిరా,తదితరులు పాల్గొన్నారు.

# ఆరుతడి పంటల సాగు పై దృష్టి సారించాలి

## సర్పంచ్ దున్నా శ్రీనివాస్.....

నడిగూడెం జులై 23,మన సాక్షి :



ఎల్ నినో ప్రభావం వలన రైతులు ఆరుతడి పంటలపై దృష్టి సారించాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. గురువారం నడిగూడెం మండల కేంద్రంలోని రైతు వేదిక నందు ఎల్ నినో ప్రభావం దృష్ట్యా ఆరు తడి పంటల సాగుపై ఏఈఓ వెంకటరెడ్డి అధ్యక్షతన రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో సకాలంలో వర్షాలు రాకపోవడం వలన ప్రభుత్వ సూచనలు పాటిస్తూ రైతులు ఆరుతడి పంటలను సాగు చేయాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పందిరి వెంకటరెడ్డి, కాసాని శివ, పాతకోట్ల రాము, నరసింహారెడ్డి, నాగ శేషు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం కొరకు అందరం పని చేద్దాం




నడిగూడెం జులై 23, మన సాక్షి :

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కొరకు అందరం కలిసి పని చేద్దామని యస్ ఐ తేజస్విని కోరారు. గురువారం నడిగూడెం మండల కేంద్రంలోని శ్రీ కొల్లు పాపాయి చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల నివారణ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించాలని తెలిపారు. గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకొని, తమ అనుకున్న లక్ష్యాన్ని చేరుకొనుటకు ఇష్టంతో చదువుకోవాలని, డ్రగ్స్,గంజాయి ఇతర మత్తు పదార్థాల బారిన పడకుండా చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలకు మొదటిసారి విచ్చేసిన ఎస్ఐ తేజస్విని ని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రఘు శ్రీదేవి,ఉపాధ్యాయులు మేరాజుద్దీన్,కత్తి వెంకటేశ్వర్లు,ఎండి మౌలానా,వేపూరి పర్వతాలు, నవీన్,కరివిరాల మాజీ సర్పంచ్ పాతకోట్ల నాగేశ్వరరావు,విద్యార్థులు పాల్గొన్నారు.

# కీతవారిగూడెం గ్రామంలో సర్ నమోదు 92 శాతం పూర్తి




గరిడేపల్లి జూలై 23 మానసాక్షి

భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్ కార్యక్రమంలో భాగంగా, గౌరవనీయులు భారీ నీటిపారుదల, ఆహార ఌ పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు, కీతవారిగూడెం గ్రామంలో బి ఎల్ వో లతో కలిసి సర్ నమోదు పురోగతిని సమీక్షించడం జరిగింది. ఇంకా నమోదు చేయించుకోని ఓటర్లను గుర్తించి వారి ఇళ్లకు వెళ్లి అవగాహన కల్పిస్తూ ఆన్‌లైన్ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయడం జరిగింది.
కీతవారిగూడెం గ్రామ పరిధిలోని 292, 293, 294, 295 పోలింగ్ బూతులలో ఈ కార్యక్రమం కొనసాగుతోంది. కీతవారిగూడెం గ్రామ గణాంకాలు పోలింగ్ బూతులు: 292, 293, 294, 295 మొత్తం సర్ ఫారాలు: 2,682 పూర్తయినవి: 2,487 (92.73%)
పెండింగ్: 195 (7.27%)
లక్ష్యం: రేపటిలోగా 100% నమోదు పూర్తి చేయడం.
ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫారాల్లో కొంతమంది మరణించిన ఓటర్లు, మరికొంతమంది డబుల్ ఓటర్లు ఉండగా, మిగిలిన అర్హులైన ప్రతి ఓటరి నమోదు పూర్తి చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేస్తున్నారు.
ఈ కార్యక్రమంలో గరిడేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.కె. చాంద్ మియా , కాంగ్రెస్ పార్టీ పి ఎల్ ఎ 2వ వార్డు సభ్యులు శ్రీ బండారు సైదులు , కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు బండారు అంజయ్య పాల్గొని బి ఎల్ ఓ పాల్గొన్నారు

# సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట జులై 23 మనసాక్షి



సూర్యాపేట పరిధిలోని ఇమాంపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, నాణ్యమైన విద్య అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులు ఉన్నత ఆశయాలతో చదివి తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని కలెక్టర్ అన్నారు. తనిఖీలో భాగంగా ముందుగా కిచెన్ రూమ్, డైనింగ్ హాల్, వెజిటబుల్ రూమ్, బియ్యం మరియు ఇతర నిత్యావసర సరుకులు నిల్వ చేసే గదులను పరిశీలించారు. సరుకుల నిల్వ విధానం, పరిశుభ్రత, నిర్వహణ తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కూరగాయలను, సరుకులను నాణ్యత దెబ్బతినకుండా వెలుతురు తగులు విధంగా ఎత్తైన ప్రదేశంలో భద్రపరచాలని, గుడ్లను ఎక్కువ కాలం నిల్వ చేయకుండా అవసరానికి అనుగుణంగా స్టాక్ పెట్టుకోవాలని సూచించారు. వంటశాల, భోజనశాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. అనంతరం పదవ తరగతి గది పరిశీలించిన జిల్లా కలెక్టర్, విద్యార్థులకు కొద్దిసేపు హిందీ పాఠాన్ని బోధించారు. విద్యార్థులతో మమేకమై పాఠ్యాంశాలపై అవగాహన కల్పిస్తూ, చదువుపై ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం కంప్యూటర్ ల్యాబ్, ప్లేగ్రౌండ్‌ను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, కంప్యూటర్ పరిజ్ఞానంలో కూడా అభివృద్ధి సాధించేలా ప్రోత్సహించాలని సూచించారు. ప్లేగ్రౌండ్‌ను విస్తరించాలని విద్యార్థులు కోరగా, కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. విద్యార్థులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజనం నాణ్యత సంతృప్తికరంగా ఉందని తెలిపారు.
మెస్ కమిటీలు రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని, ప్రతిరోజు స్టాక్ వివరాలను నమోదు చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం డైట్, కాస్మొటిక్ చార్జీలను పెంచిన నేపథ్యంలో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు.
గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన వాతావరణం కల్పించాలని, వారు క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. టాయిలెట్స్, ఫ్యాన్లు, లైట్లు, డోర్లు ఏవైనా మైనర్ రిపేర్లు ఉంటే 15 రోజులలో పూర్తి చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సీహెచ్ పద్మ, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయురాలు భవాని తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తల రక్తదానం, అన్నదానం

శాలిగౌరారం జూలై 23 మనసాక్షి




భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆయన స్వగ్రామం శాలిగౌరారంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గాన్ని ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి ఎంతో అభివృద్ధి చేస్తున్నారని, పార్లమెంట్ లో తెలంగాణ రాష్ట్ర సమస్యల సాధన పట్ల గొంతెత్తి వినిపిస్తున్న మంచి నాయకుడని కొనియాడారు. ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా చైత్ర ఫౌండేషన్ చైర్మన్ యంగలి రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో దాదాపు 600 మందికి అన్నదానం నిర్వహించారు.
శాలిగౌరారం లయన్స్ క్లబ్, యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నల్లగొండ రెడ్ క్రాస్ సహకారంతో యువకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పండ్లు, జ్యూస్ పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చింత ధనుంజయ్య,రాష్ట్ర నాయకులు నూక కిరణ్ కుమార్ యాదవ్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్, మాజీ మండల అధ్యక్షులు కందాల సమరం రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మెన్ పాదూరి శంకర్ రెడ్డి,వైస్ చైర్మెన్ నరిగె నర్సింహ, సింగల్ విండో వైస్ చైర్మెన్ చామల మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు చామల జైపాల్ రెడ్డి, చాడ సురేష్ రెడ్డి,ఎర్ర యాదగిరి,నోముల జనార్దన్, తీరుపారి మల్లయ్య, బెల్లి వీరభద్రం, భూపతి అంజయ్య, బొమ్మగాని రవి,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి వేముల గోపినాథ్, వడ్లకొండ పరమేష్ , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బొల్లికొండ గణేష్, బోడ అరుణ్, పెరుమాండ్ల నరేష్, నూక కిషోర్, లోడంగి మహేష్, సర్పంచ్ లు కట్టంగూరి సురేందర్ రెడ్డి, తోటకూరి పరశురాములు, సుంచు నర్సింహ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పడాల రమేష్, గైగుల్ల అవిలయ్య, లతీఫ్, కూతాటి సోమయ్య, దేవరకొండ జయరాజు, బోడ దానయ్య, నాయకులు జమ్ము అశోక్,పుల్లూరి దేవేందర్,
ననుబోతు అంజయ్య, గూని వెంకటయ్య, ఎర్ర సుధాకర్, కల్లూరి సైదులు, ఆకుల శ్రీనివాస్, గుత్తా రవీందర్ రెడ్డి, బండమీది రమేష్, తాటిపాముల రవి, సుల్తాన్ యల్లయ్య, షేక్ జహంగీర్, నోముల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష పత్రం లీకేజీ చేసిన వారిని కఠినంగా శిక్షించాలి.

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు

సూర్యాపేట జులై 23 మనసాక్షి




నీట్ పరీక్ష లీకేజ్ కి బాధ్యత వహించి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నల్లాల బావి సెంటర్ లో నీట్ పేపర్ లీకేజ్ కి బాధ్యత వహిస్తూ కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, ఢిల్లీలో విద్యార్థులపై లాఠీ చార్జిని చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ
నీట్ పరీక్షల్లో జరిగిన అక్రమాలు, పేపర్ లీక్‌లకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ)ను రద్దు చేయాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జంతర్ మంతర్ వద్ద వేలాది మంది విద్యార్థులు, యువత గుమిగూడారని అన్నారు. శాంతియుత నిరసన తెలియజేస్తున్న వారి పై పోలీసులు దాడి చేయడం దుర్మార్గమన్నారు. పోలీసు దాడులు ప్రజాస్వామ్య హక్కులపై దాడిగా ఆయన అన్నారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు పోలీసులు దారుణంగా వ్యవహరించడంతో పలువురు విద్యార్థులు, యువకులు గాయపడ్డారని, కొందరి పరిస్థితి విషమంగా ఉందన్నారు. పేపర్ లీక్‌లకు బాధ్యులను గుర్తించడంలో, విద్యార్థుల భవిష్యత్తును కాపాడడంలో మోదీ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. దేశవ్యాప్తంగా నెల రోజులుగా కొనసాగుతున్న నిరసనల పట్ల ప్రభుత్వం మొండివైఖరి అవలంబించడం దురదృష్టకరమన్నారు.
ప్రజలలో, ముఖ్యంగా యువతలో పెరుగుతున్న ఆగ్రహాన్ని అణచివేత చర్యలతో అరికట్టలేరని హెచ్చరిస్తూ, ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని, ఎన్టీఏను రద్దు చేయాలని, అరెస్టు చేసిన నిరసనకారులందరినీ వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజీ వల్ల 20 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని వారికి ప్రభుత్వం ఒక్కొక్క విద్యార్థికి కోటి రూపాయలకు చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, మేకన బోయిన శేఖర్,వేల్పుల వెంకన్న, వీరబోయిన రవి, సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, నాయకులు పంతంగి గోపాల్, కొండ వెంకన్న, శ్రీను, గోపయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ కళాకారుల త్యాగాలకు న్యాయం చేయాలి

## తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కోట వీరస్వామి

గరిడేపల్లి జూలై 23 మనసాక్షి

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కేంద్రంలో కోట వీరస్వామి జిల్లా అధ్యక్షులు పత్రికా ముఖంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో వేలాది మంది కళాకారులు తమ పాటలు, ఆటలు, నాటికలు, బుర్రకథలు, ఒగ్గుకథలు, డప్పు వాయిద్యాలతో ప్రజల్లో చైతన్యం నింపారు. "తెలంగాణ వస్తే మా బతుకులు మారతాయి, మా కళకు గౌరవం వస్తుంది" అనే ఆశతో ఎంతో మంది తమ చదువులను మధ్యలోనే వదిలేశారు. తల్లిదండ్రులను, కుటుంబాలను విడిచి ఉద్యమమే జీవితంగా భావించి ప్రజల్లో తిరిగారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత తమ త్యాగాలకు తగిన గుర్తింపు, ఉపాధి, గౌరవం లభిస్తుందని ఆశించిన ఉద్యమ కళాకారుల కలలు నెరవేరలేదు. గత పదేళ్లలో ఎంతో మంది కళాకారులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తినడానికి తిండి లేక, ఉండడానికి ఇల్లు లేక, కుటుంబాన్ని పోషించలేని పరిస్థితికి చేరుకున్నారు. బయటకు వెళితే "నమస్తే అన్నా" అంటూ గౌరవించే వారు ఎందరో ఉన్నా, ఇంటికి వెళ్లిన తర్వాత భార్యా పిల్లల బాధలను చూసి కన్నీరు పెట్టుకునే పరిస్థితి అనేక మంది ఉద్యమ కళాకారులది. తెలంగాణ ఉద్యమ విజయానికి కళాకారుల పాత్ర ఎంతో గొప్పది. వారి పాటలు ఉద్యమానికి ఊపిరి పోశాయి. అలాంటి కళాకారులు నేడు ఉపాధి కోసం ఎదురుచూడడం బాధాకరం. వారి త్యాగాలను గుర్తించడం అంటే కేవలం సన్మానాలు చేయడం కాదు, వారి జీవితాలకు భరోసా కల్పించడం కూడా ప్రభుత్వ బాధ్యతేని, అందువల్ల తెలంగాణ ప్రభుత్వం ఉద్యమ



కళాకారుల సమస్యలను అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించి, అర్హులైన ఉద్యమ కళాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలు లేదా స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ప్రత్యేక విధానాన్ని రూపొందించాలని మనస్ఫూర్తిగా ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాము . సంక్షేమ పథకాలు, గృహ వసతి, ఆరోగ్య భద్రత, నెలవారీ ఆర్థిక సహాయం వంటి అంశాలపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలిని . తెలియజేశారు ఉద్యమంలో తమ యవ్వనాన్ని అంకితం చేసిన కళాకారులకు న్యాయం జరిగితేనే తెలంగాణ ఆత్మ నిజమైన అర్థంలో సాకారమవుతుంది. ఉద్యమ త్యాగాలకు గౌరవం చెల్లించే సమయం ఇదే. తెలంగాణ కోసం పాడిన గొంతులు నేడు ఆకలితో మౌనంగా ఉండకూడదు. వారి జీవితాల్లో వెలుగులు నింపే బాధ్యత తెలంగాణ ప్రభుత్వానిదేని వారు మాట్లాడారు

# ఎస్ఐఆర్‌లో ప్రతి ఓటరు భాగస్వామ్యం కావాలి



శేరిలింగంపల్లి 23 జూలై మన సాక్షి

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా మాదాపూర్ డివిజన్ గోకుల్ ప్లాట్స్ కాలనీలో జరుగుతున్న ఎన్యూమరేషన్ ప్రక్రియను పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ, మాజీ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్‌తో కలిసి గురువారం పరిశీలించారు. సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, ప్రతి ఓటరు ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తి వివరాలతో నింపి సంతకం చేసి బీఎల్‌వోలకు అందజేయాలని సూచించారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కు అని, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటును నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఫారం నింపడమే కాకుండా దానిని తిరిగి బీఎల్‌వోకు అందజేస్తేనే ఓటు నమోదు పూర్తవుతుందని, లేకపోతే ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. పేద, మధ్యతరగతి ప్రాంతాల్లో ప్రజలు నమోదు కోసం ముందుకు వస్తున్నప్పటికీ, తక్కువ సమయం, ఫారాల ఆలస్య పంపిణీ, హైరైజ్ అపార్ట్‌మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీల్లోకి బీఎల్‌వోలకు ప్రవేశం లభించకపోవడం వంటి సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. పరిస్థితుల్లో ప్రజలు, కాలనీ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, యువత, ప్రజాప్రతినిధులు కలిసి ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఎన్యూమరేషన్ ఫారాలు అందజేసే సమయంలో ఎలాంటి పత్రాలు జతచేయాల్సిన అవసరం లేదని, కుటుంబంలో ఎవరైనా ఒకరు సంతకం చేసి బీఎల్‌వోకు ఫారం అప్పగిస్తే సరిపోతుందని తెలిపారు. ఫారం సమర్పించిన వారి పేర్లు ముసాయిదా, తుది ఓటరు జాబితాల్లో కొనసాగుతాయని, సమర్పించని వారు అనంతరం అదనపు ప్రక్రియలు పూర్తి చేయాల్సి వస్తుందని గాంధీ వివరించారు. అధికారులతో సహకరించి ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బి.ఎల్. ఓలు, నాయకులు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటర్ రివిజన్

తుంగతుర్తి మన సాక్షి జూలై 23.

తుంగతుర్తి మండల కేంద్రంలోని పలు గ్రామాలలో సర్ ప్రక్రియను తొందరగా పరిశీలించి పాములను నింపి అందజేయాలనికాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటరు రివిజన్ కార్యక్రమం వేగవంతంగా చేయాలని
శాసన సభ్యులు గౌరవ శ్రీ మందుల. సామేల్ ఆదేశానుసారం మేరకు ఈరోజు వెంపటి దేవుని గుట్ట తండా రామన్నగూడెం వెంపటి. గొట్టిపర్తివివిధ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటరు రివిజన్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న ఓటరు జాబితా సవరణ (రివిజన్) ప్రక్రియను పరిశీలించి, పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలను స్థానిక బీఎల్ఓ కి అందజేశారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేగటి రవి గౌడ్ మాట్లాడుతూ, అర్హత కలిగిన ప్రతి ఒక్క నిజమైన ఓటరు కూడా ఓటరు జాబితాలో నుంచి మిస్ కాకుండా ప్రతి బూత్ లెవల్ ఏజెంట్ బి ఎల్ ఎ.ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అలాగే డ్యూయల్ ఓటర్లు ఉన్నట్లయితే వారిని చైతన్యపరచి ఒకే




చోట ఓటు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓటరు నమోదు, మార్పులు, చేస్తామని చేర్పులు, తొలగింపులకు సంబంధించిన ఫారాలను నింపే సమయంలో పూర్తి వివరాలతో, నిబంధనలకు అనుగుణంగా జాగ్రత్తగా నింపాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో బి ఎల్ ఓ ల నియోజకవర్గ ఇంచార్జ్ పానుగంటి నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, సొసైటీ చైర్మన్ గుడిపాటి సైదులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రుద్ర రామచంద్రు,పోలేపాక రామచంద్రు,నల్లు రామచంద్రారెడ్డి, మహేందర్ కొండరాజు, వీరబోయిన గంగరాజు, దీప్లా నాయక్, కొండ పరశు రాం, అబ్బ గాని వేణు, వెంకటేష్ నేత,
కొండా వెంకన్న, యాదగిరి, ఆకారపు ఎల్లయ్య, తప్పట్ల శంకర్, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి.

తుంగతుర్తి మనస్సాక్షి జూలై 23.

తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోనినాగారం మండల పరిధిలో: నీట్ పరీక్ష లీకేజ్ కి బాధ్యత వహించి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని సిపిఎం మండల కార్యదర్శి దేవరకొండ యాదగిరిడిమాండ్ చేశారు. గురువారం నాగారం మండల కేంద్రంలో నీట్ పేపర్ లీకేజ్ కి బాధ్యత వహిస్తూ కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, ఢిల్లీలో విద్యార్థులపై లాఠీ చార్జిని చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ
నీట్ పరీక్షల్లో జరిగిన అక్రమాలు, పేపర్ లీక్‌లకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ)ను రద్దు చేయాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జంతర్ మంతర్



వద్ద వేలాది మంది విద్యార్థులు, యువత గుమిగూడారని అన్నారు. శాంతియుత నిరసన తెలియజేస్తున్న వారి పై పోలీసులు దాడి చేయడం దుర్మార్గమన్నారు. పోలీసు దాడులు ప్రజాస్వామ్య హక్కులపై దాడిగా ఆయన అన్నారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు పోలీసులు దారుణంగా వ్యవహరించడంతో పలువురు విద్యార్థులు, యువకులు గాయపడ్డారని, కొందరి పరిస్థితి విషమంగా ఉందన్నారు. పేపర్ లీక్‌లకు బాధ్యులను గుర్తించడంలో, విద్యార్థుల భవిష్యత్తును కాపాడడంలో మోదీ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. దేశవ్యాప్తంగా నెల రోజులుగా కొనసాగుతున్న నిరసనల పట్ల ప్రభుత్వం మొండివైఖరి అవలంబించడం దురదృష్టకరమన్నారు.
ప్రజలలో, ముఖ్యంగా యువతలో పెరుగుతున్న ఆగ్రహాన్ని అణచివేత చర్యలతో అరికట్టలేరని హెచ్చరిస్తూ, ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని, ఎన్టీఏను రద్దు చేయాలని, అరెస్టు చేసిన నిరసనకారులందరినీ వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజీ వల్ల 20 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని వారికి ప్రభుత్వం ఒక్కొక్క విద్యార్థికి కోటి రూపాయలకు
చొప్పున ఎక్స్గ్రేషియా చెల్లించాలని
డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కడెం కుమార్, గుడి పురి వెంకటేశ్వర్లు, నాయకులు తంగేళ్ల వెంకన్న, శ్రీధర్, సురేష్, ఎల్లయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపద వస్తే అండగా మేముంటాం

మల్కాజిగిరి ప్రెస్ క్లబ్

మేడ్చల్ మల్కాజిగిరి జులై 23 మన సాక్షి



అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రిపోర్టర్ పరమేష్ ను
మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ 518/23 ఆధ్వర్యంలో వెళ్ళి పరామర్శించి, రూ.10 వేల చెక్కును అందజేయడం జరిగింది.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీతభత్యాలు లేని జీవితాలు విలేకరులవి, ఆపద వస్తే ఆర్థికంగా సర్దుబాటు కానీ జీవితాలు, మా తోటి విలేకరులకి ఆపద వస్తే అండగా మేముంటాం అని అన్నారు.
ఈ కార్యక్రమంలో బాలరాజు, విశాల్ యాదవ్, రెహమాన్, సంగమేష్, మహేందర్ యాదవ్, నాగరాజు, అక్కల రాజు, ప్రభాకర్, కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నేడే డయల్ యువర్ డిఎం

మేడ్చల్ మల్కాజిగిరి జులై 23 మన సాక్షి



సికింద్రాబాద్, కంటోన్మెంట్ పరిసర ప్రాంత ప్రజలకొరకు నేటి మధ్యాహ్నం 3:00 గంటల నుంచి 4:00 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కంటోన్మెంట్ డిపో మేనేజర్ కవిత ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున ఆర్టీసీకి సంబంధించిన సమస్యలు, సూచనలు, ఫిర్యాదులను 9959226143 నెంబర్ ద్వారా మా దృష్టికి తీసుకురావాలనీ తద్వారా ఆర్టీసీ సేవలను అభివృద్ధి పరచుకునే అవకాశం కల్పించగలరని ఆమె కోరారు.

# ముకుంద నాయక్ తాండలో కాళికామాత విగ్రహ ప్రతిష్ఠాపన

కంగ్టి, జులై 23, మన సాక్షి :-



కంగ్టి మండల ముకుంద నాయక్ తాండలో శ్రీ కాళికామాత విగ్రహ ప్రతిష్ఠాపన, ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాళికామాత జగదీశ్వర్ మహారాజ్ ముఖ్య అతిథిగా విచ్చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించి కాళికామాత విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దిశా కమిటీ సభ్యులు ప్రకాశ్ రాథోడ్, గ్రామ సర్పంచ్ ప్రకాశ్ నాయక్ , లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్హెచ్పిఎస్ ) సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రామావత్ సురేష్ నాయక్, రవి నాయక్, ప్రేమ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు. కార్యక్రమం భక్తి, ఆధ్యాత్మిక వాతావరణంలో విజయవంతంగా ముగిసింది అన్నారు.

# అంతర్జాతీయ స్వీయ సంరక్షణ దినోత్సవం




గుర్రంపోడు, జూలై 23,మన సాక్షి :

తెలంగాణలో గుండె జబ్బులు, బ్రెయిన్ స్ట్రోక్ కేసులు అలార్మింగ్ స్థాయిలో పెరుగుతున్నాయని 108 ఈఎమ్ఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ మీడియా రిపోర్ట్ హెచ్చరించింది. అంతర్జాతీయ స్వీయ సంరక్షణ దినోత్సవం (ఇంటర్నేషనల్ సెల్ఫ్-కేర్ డే) సందర్భంగా విడుదల చేసిన ఈ షాకింగ్ రిపోర్ట్ ప్రకారం.. ఈ ఏడాది కేవలం మొదటి ఆరు నెలల్లోనే రాష్ట్రంలో 17,940 చెస్ట్ పెయిన్ కేసులు, 5,025 స్ట్రోక్ కేసులు నమోదయ్యాయి. ఒకప్పుడు వృద్ధులకు మాత్రమే పరిమితమైన ఈ హెల్త్ ప్రాబ్లమ్స్, ఇప్పుడు 30 నుండి 40 ఏళ్ల లోపు యువతలోనే ఎక్కువగా కనిపిస్తున్నాయని రిపోర్ట్ స్పష్టం చేసింది. ఇక నేషనల్ శాంపిల్ సర్వే ప్రకారం గత 7 ఏళ్లలో దేశంలో హార్ట్ పేషెంట్ల సంఖ్య ఏకంగా 3 రెట్లు పెరగ్గా, చివరకు 15-29 ఏళ్ల టీనేజర్లు, యూత్ కూడా ఈ లిస్టులో ఉండటం ఆందోళన కలిగిస్తోంది. హై బ్లడ్ ప్రెషర్, డయాబెటిస్, హై కొలెస్ట్రాల్ మరియు అన్‌హెల్తీ లైఫ్‌స్టైల్ వల్లే ఈ ఎమర్జెన్సీ కేసులు పెరుగుతున్నాయని వైద్యులు విశ్లేషించారు. ఈ ముప్పు నుండి తప్పించుకోవడానికి నిపుణులు 5-స్టెప్స్ 'హార్ట్' ఫార్ములాను సజెస్ట్ చేశారు. ఇందులో భాగంగా జంక్ ఫుడ్స్ మాని హెల్తీ డైట్ తీసుకోవడం, డైలీ కనీసం 30 నిమిషాల పాటు వాకింగ్ చేయడం, స్మోకింగ్ మరియు ఆల్కహాల్ వంటి బ్యాడ్ హ్యాబిట్స్‌కు దూరంగా ఉండటం ప్రతీ ఒక్కరూ అలవాటు చేసుకోవాలి. వీటితో పాటు ప్రతి 3 నెలలకు ఒకసారి బీపీ, షుగర్, లిపిడ్ ప్రొఫైల్ టెస్టులు చేయించుకుంటూ, మెంటల్ స్ట్రెస్ తగ్గించుకోవడానికి రోజుకు 10 నిమిషాలు మెడిటేషన్ చేయాలని నివేదిక సూచించింది. సెల్ఫ్-కేర్ అనేది లగ్జరీ కాదు, అదొక నెసెసిటీ అని పేర్కొంటూ.. రోజుకు 7-8 గంటల నిద్ర, డిజిటల్ డిటాక్స్‌తో పాటు రోడ్డుపై వెళ్లేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్ట్ పెట్టుకోవడం కూడా ఇందులో భాగమేనని గుర్తు చేశారు. ఒకవేళ ఎవరికైనా సడన్‌గా చెస్ట్ పెయిన్ లేదా స్ట్రోక్ సింప్టమ్స్ కనిపిస్తే, ఏమాత్రం టైమ్ వేస్ట్ చేయకుండా వెంటనే 108 అంబులెన్స్‌కు కాల్ చేయడం అత్యంత కీలకమైన స్టెప్ అని 108 ఈఎమ్ఆర్ఐ యాజమాన్యం స్పష్టం చేసింది.




## మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు

ఎస్సై క్రాంతి కుమార్.

తుంగతుర్తి, మన సాక్షి, జూలై 23:

తుంగతుర్తి మండల పరిధిలోని తెలంగాణ చౌరస్తా వద్దయువతను పట్టి పీడిస్తున్న మాదకద్రవ్యాల (డ్రగ్స్) మహమ్మారికి దూరంగా ఉండాలని తుంగతుర్తి ఎస్సై క్రాంతికుమార్మాట్లాడుతూపిలుపునిచ్చారు. తుంగతుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో ఈరోజు స్థానిక ప్రజలు, యువతకు మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. డ్రగ్స్ అలవాటు వల్ల జీవితాలు ఎలా నాశనమవుతాయో వివరించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, ఉన్నతమైన లక్ష్యాల వైపు అడుగులు వేయాలని కోరారు. గంజాయి లేదా ఇతర నిషేధిత మత్తు పదార్థాల విక్రయాలు, రవాణాపై సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు రహస్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్థానిక యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

# స్థల వివాదం పరిష్కరించాలని తహశీల్దార్ కు వినతి

రామసముద్రం,జులై23 మనసాక్షి



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం, అరికెల గ్రామ పంచాయతీ, చింతమాకులపల్లి గ్రామంలో పూర్వం నుండి గ్రామ దేవత గంగమ్మ గుడి వున్నదని,ఆ గుడి శిథిలావస్థకు చేరుకోవడంతో గ్రామ ప్రజలందరూ నూతనంగా గుడి నిర్మాణం చేపట్టి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం చేయు సందర్భంగా 2సంవత్సరాల నుండి వి. పార్వతమ్మ,చిన్న నారాయణప్ప,మసెప్ప అను ముగ్గురు గుడికి అనుకోని ఇటుకలు పెట్టినారని వాటిని తొలగించినందుకు వారు గొడవలు చేస్తున్నారని కావున గ్రామ సర్వే నెంబర్ 273 ను సర్వే చేసి ఆలయ అభివృద్ధికి తగు న్యాయం చేయాలని గ్రామస్థులు గురువారం తాహశీల్దార్ కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు అమూల్యమైనది

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు, జూలై 23(మనసాక్షి) :



పటాన్చెరువు నియోజకవర్గంలోని ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రతి ఓటు ప్రాణాధారమని, ఓటు హక్కును పరిరక్షించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నియోజకవర్గంలో అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే అర్హులైన ప్రతి ఓటరు ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్స్ రివిజన్) ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొని, ఆగస్టు 3వ తేదీ లోపు తమ దరఖాస్తులను పూర్తి వివరాలతో సమర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గురువారం పటాన్చెరు డివిజన్‌లోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్ఐఆర్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 30 ప్రచార రథాలను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజల భాగస్వామ్యంతోనే ఒక ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని, ఆ భాగస్వామ్యానికి తొలి మెట్టు ఓటు హక్కేనని స్పష్టం చేశారు. పటాన్చెరులో శాశ్వతంగా నివసిస్తున్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును కాపాడుకునేందుకు ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ ప్రక్రియలో పాల్గొనని వారు తమ విలువైన ఓటు హక్కును కోల్పోయే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజాస్వామ్య బలోపేతానికి, పటాన్చెరు అభివృద్ధి ప్రస్థానంలో భాగస్వాములు కావాలంటే ప్రతి ఓటరు బాధ్యతగా ఎస్ఐఆర్‌లో పాల్గొనాలని కోరారు. నియోజకవర్గ పరిధిలోని తొమ్మిది డివిజన్లు, మూడు మున్సిపాలిటీలు, రెండు మండలాల్లోని ప్రతి వార్డు వరకు ఈ ప్రచార రథాలు చేరుకుని ప్రజలకు ఎస్ఐఆర్‌పై అవగాహన కల్పిస్తాయని తెలిపారు. అలాగే ప్రార్థనా స్థలాలు, క్రీడా ప్రాంగణాలు, విద్యా సంస్థలు, పార్కులు, మార్కెట్లు, పారిశ్రామిక ప్రాంతాలు తదితర ప్రజా ప్రదేశాల్లో వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా ఎస్ఐఆర్ ప్రాముఖ్యతను విస్తృతంగా తెలియజేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజలు



బీర్కూర్ (మన సాక్షి ) జులై 23.

బీర్కూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని, బీర్కూరు మండలం యూత్ లీడర్ మియాపురం శశికాంత్ అద్వారంలో, పోచారం భాస్కర్ రెడ్డి అభిమానులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకాలు, అర్చనలు చేసి భాస్కర్ రెడ్డి ఆయురారోగ్యాలతో, ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ప్రార్థించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు, ప్రజలకు భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో బీర్కూర్ మండలం యూత్ అధ్యక్షులు శశికాంత్, బస్వరాజ్ పటేల్, భాస్కర్, ప్రశాంత్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు అభిమానులు పాల్గొన్నారు. భాస్కర్ రెడ్డి ప్రజలకు అందిస్తున్న సేవలను కొనయాడతాయని శశికాంత్ తెలిపారు పోచారం భాస్కర్ రెడ్డి యువతకు ముందు నడిపే ఒక మంచి లీడర్ అని శశికాంత్ తెలిపారు. బీర్కూర్ గ్రామస్తులు భాస్కర్ రెడ్డి ను జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది.

# చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు

## ప్రతిభ చూపిన ఆదర్శ పాఠశాల టాపర్లకు నగదు పురస్కారాలు అందజేత..

పటాన్చెరు, జూలై 23/ (మనసాక్షి) :



బొల్లారం పరిధిలోని చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి.చంద్రారెడ్డి అన్నారు. గురువారం బొల్లారం డివిజన్ పరిధిలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన సభలో పదో తరగతి, ఇంటర్మీడియట్ టాపర్లను కాంగ్రెస్ పార్టీ నాయకులు వి.చంద్రారెడ్డి మరియు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి ముఖ్యఅతిథిలుగా హాజరై స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి అభినందించారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించిన ఆయా విద్యార్థులకు నగదు పురస్కారాలను అందించి ప్రోత్సహించారు. రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి మరియు మాజీ ఎంపీటీసీ కృష్ణంరాజు గతంలో ఇచ్చిన హామీ మేరకు పాఠశాల టాపర్లుగా నిలిచిన పదో తరగతి, ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులలో ఫస్ట్, సెకండ్ ర్యాంకులు సాధించిన వారికి ముప్పై వేల రూపాయల నగదు(30,000/-) బహుమానాలను చంద్రారెడ్డి మరియు జైపాల్ రెడ్డి గారి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఉత్తమ ఫలితాలు సాధించలేని విద్యార్థులు నిరాశ చెందవద్దని చంద్రారెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దుతూ, విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులను ప్రభుత్వం మరింత మెరుగుపరుస్తున్నట్లు తెలిపారు. స్మార్ట్ ఫోన్లకు దూరంగా ఉంటూ చదువుపై శ్రద్ధ పెట్టి మంచి ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. చదువుతోనే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి నాయకులను ఘనంగా సన్మానించారు. విద్యార్థులను అందిస్తున్న ప్రోత్సాహాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గోపాలమ్మ , స్థానిక నాయకులు సంపత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రాజ్ గోపాల్, దీనానాద్, యువజన నాయకులు అబ్దుల్ బషీర్, పఠాన్చెరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇమ్రాన్, మాజీ వార్డ్ సభ్యుడు భాస్కర్, దిగంబర్, నవీన్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడి పిల్లలకు బొబ్బ ట్రస్ట్ విద్యా కానుక



శేరిలింగంపల్లి, జూలై 23 మన సాక్షి

టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 50వ జన్మదిన సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్లో భాగంగా చందానగర్ డివిజన్‌లోని ఐదు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన పేద విద్యార్థులకు బొబ్బ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా విద్యా సామగ్రిని పంపిణీ చేశారు.

?మాజీ మినిమం వేజ్ బోర్డ్ చైర్మన్ సామ వెంకట్ రెడ్డి, ట్రస్ట్ డైరెక్టర్ ఉ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేముకుంట (తెలుగు, ఉర్దూ మీడియం), వేమన వీకర్ సెక్షన్, శివాజీ నగర్, ఇందిరా నగర్ బస్తీ పాఠశాలలకు చెందిన 600 మంది విద్యార్థులకు రూ. 3 లక్షల విలువైన 5,000 నోట్‌బుక్స్, 600 పెన్సిల్ బాక్సులను అందజేశారు. పిల్లల చదువుకు ఆసరాగా నిలుస్తున్న బొబ్బ నవత రెడ్డి సేవా దృక్పథాన్ని పలువురు ప్రశంసించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మల్లికార్జున్ శర్మ, రాజన్న, సలీం, చందర్ రావు, నగేష్ రెడ్డి, ఇతర నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ చికిత్సలో జీవన ప్రమాణాలు పెంచడమే లక్ష్యం

శేరిలింగంపల్లి, జూలై 23: మన సాక్షి




క్యాన్సర్ సంరక్షణలో వ్యాధి నయంతో పాటు రోగుల బాధను తగ్గించి, వారి జీవన ప్రమాణాలను, మానవ గౌరవాన్ని కాపాడడమే ప్రధాన లక్ష్యం కావాలని భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు.

?నానక్‌రామ్‌గూడలోని స్టార్ క్యాన్సర్ సెంటర్‌లో గురువారం ఏర్పాటు చేసిన ప్రత్యేక పెయిన్ పాలియేటివ్ కేర్ సర్వీసెస్ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. సమగ్ర పాలియేటివ్ కేర్ సేవలను అందుబాటులోకి తెచ్చిన నగరంలోనే మొదటి ప్రైవేట్ ఆసుపత్రిగా స్టార్ హాస్పిటల్స్ నిలవడం అభినందనీయమన్నారు. క్రమం తప్పకుండా హెల్త్ చెకప్‌లు చేయించుకోవడం ద్వారా క్యాన్సర్‌ను ప్రారంభంలోనే గుర్తించి సమర్థవంతంగా నయం చేయవచ్చని సూచించారు.

?ఈ సందర్భంగా సమాజానికి సేవలు అందించిన హెల్త్‌కేర్ హీరోలు--- డాక్టర్ గౌడ శ్రీహరి (1,000 ఉచిత సర్జరీలు), ప్రదీప్ చౌదరి (ఎండీ , జెమిని ఎడిబుల్స్ - ఆర్థిక సాయం), డాక్టర్ గాయత్రి పలాట్ (పాలియేటివ్ కేర్ నిపుణురాలు)లను ఆయన ఘనంగా సన్మానించారు.

?క్యాన్సర్ నిర్ధారణ అయిన తొలిరోజు నుంచే చికిత్సతో పాటు నొప్పి నివారణ, మానసిక మద్దతు అందిస్తామని ఆసుపత్రి ఛైర్మన్ డాక్టర్ గోపీచంద్ మన్నం, డైరెక్టర్ డాక్టర్ రమేష్ గూడపాటి తెలిపారు.

# శ్రీ మాణిక్ ప్రభు హై స్కూల్‌లో మొక్కలు నాటిన విద్యార్థులు

జహీరాబాద్, జూలై 23, మనసాక్షి



జహీరాబాద్ పట్నంలోని శ్రీ మాణిక్ ప్రభు హై స్కూల్ (ఇంగ్లీష్ మీడియం) లో గురువారం విద్యార్థుల చేత ఘనంగా మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం మరియు విద్యార్థుల్లో ప్రకృతి పట్ల బాధ్యతను పెంపొందించే లక్ష్యంతో పాఠశాల ఆవరణలో సుమారు 100 మొక్కలను విద్యార్థుల చేత నాటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొక్కలను నాటడం మాత్రమే కాకుండా, వాటిని సంరక్షించడం కూడా ప్రతి విద్యార్థి బాధ్యత అని ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ "ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి, దానిని సంరక్షిస్తే పచ్చని పర్యావరణం నిర్మించడం సాధ్యమవుతుంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడంతో పాటు, సమాజానికి ఒక మంచి సందేశాన్ని అందించింది. కార్యక్రమం విజయవంతంగా ముగియగా, విద్యార్థులందరూ మొక్కలను సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.వెంకటయ్య అలాగే ఉపాధ్యాయ బృందం అరుణా నర్సింలు లక్ష్మీ వంశీ మధు మందాకిని మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను తక్షణమే తొలగించాలి



శేరిలింగంపల్లి, జూలై 23: మన సాక్షి

విద్యార్థుల ఉద్యమాలపై కేంద్ర ప్రభుత్వ అణచివేత వైఖరిని నిరసిస్తూ కేంద్ర విద్యుక్త శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను వెంటనే పదవి నుంచి తొలగించాలని ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ డెమోక్రటిక్ స్టూడెంట్స్, ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు పల్లె మురళి, గడ్డం నాగార్జున కోరారు. విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మదీనాగూడ నుంచి చందానగర్ అంబేడ్కర్ విగ్రహం వరకు గురువారం భారీ ప్రదర్శన నిర్వహించి, కేంద్ర మంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు.

?ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఢిల్లీ పార్లమెంట్ ముట్టడి సందర్భంగా ప్రశాంతంగా పోరాడుతున్న విద్యార్థులు, యువతపై పోలీసులు లాఠీలతో కొట్టడం, కంటికి నీరు తెప్పించే పొగను ప్రయోగించడం తగదన్నారు. కేంద్ర పాలన ఆంగ్లేయుల కాలాన్ని గుర్తుచేస్తోందని అన్నారు. ఢిల్లీ జంతర్ మంతర్ పోరాటానికి మద్దతుగా శుక్రవారం నిర్వహించే రాష్ట్రవ్యాప్త చదువుల నిలయాల మూసివేతను విద్యార్థులు, తల్లిదండ్రులు, మేధావులు జయప్రదం చేయాలని కోరారు.

?ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు తేజ, శ్రీకాంత్, అరుణ్, గణేష్, దుర్గాప్రసాద్, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ల శాఖ ప్రైవేట్ పరం ఆలోచన మానుకోవాలి

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్

రామసముద్రం జులై 23 మనసాక్షి




అన్నమయ్య జిల్లా రాష్ట్ర ఆదాయ వనరులలో రిజిస్ట్రేషన్ శాఖ మొదటి వరుసలో నిలుస్తుందని, అలాంటి రిజిస్ట్రేషన్ శాఖను ప్రయివేటు పరం చేయాలనే దుర్మార్గపు ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని కాంగ్రెస్ పార్టీ మదనపల్లె సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ డిమాండ్ చేశారు. మదనపల్లెలో దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన పెన్‌డౌన్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ మద్దతు ప్రకటించి, సంఘీ భావంగా నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్.రెడ్డీ సాహెబ్ మాట్లాడుతూ ప్రజల ఆస్తులకు రక్షణ లేని విధంగా రిజిస్ట్రేషన్ కార్యాలయాలు ప్రైవేటుపరం చేయడానికి చంద్రబాబు నాయుడు చూపుతున్న ఆసక్తి ప్రజలను కోర్టుల చుట్టూ తిప్పడం, వైషమ్యాలు పెంచడమే అని విమర్శలు గుప్పించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న ఈ చర్య వల్ల ప్రజల డేటా అంత ప్రైవేటు వ్యక్తులు చేతులలోకి వెళుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. స్టాంపు డ్యూటీ కట్టించుకునేది ప్రైవేటు వ్యక్తులు అంటే ప్రభుత్వాదాయాన్ని వారి చేతుల్లో పెట్టినట్లే అని అన్నారు. ప్రజల ఆస్తులకు భద్రత ఉండదు, ఆస్తుల వివరాలు అక్రమార్కుల చేతులకు వెళ్లడం ఖాయం అన్నారు. తక్షణం జీవో నెంబర్ 396 ను రద్దుచేసి దస్తావేజు లేఖర్ల, స్టాంపు వెండేర్ల జీవనోపాధిని కాపాడాలని డిమాండ్ చేశారు. జీవో 396 రద్దు అయ్యే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, మాజీ కౌన్సిలర్ మీనా కుమారి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శరత్, కుమార్ రెడ్డి, అన్నమయ్య జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి ముబారక్ ఖాన్, రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు మహమ్మద్ షరీఫ్, ఆర్ నాగరాజ, జీవన్, ఈశ్వరమ్మ, డాక్యుమెంట్ రైటర్ల సంఘం అధ్యక్షుడు రంగు గుణశేఖర్, ఉపాధ్యక్షుడు నాగమునేంద్ర, కార్యదర్శి నందా, రెడ్డెప్ప యాదవ్, లవానీ మొహమ్మద్ ఖాన్, మురళి, పి.రమేశ్, నూర్ మొహమ్మద్, దేవిక, భువనేశ్వరి పాల్గొన్నారు.

# సర్ ప్రత్యేక ఓటరు జాబితా అవగాహన కొరకు ప్రచార రథాల ప్రారంభోత్సవం

## బి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాద్రి పృథ్వీరాజ్

పటాన్చెరు, జూలై 23(మనసాక్షి) :




పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సర్ ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంపై ప్రజాలకు అవగాహన కోసం ఏర్పాటుచేసిన ప్రచార రథాల ప్రారంభోత్సవంలో గూడెం మహిపాల్ రెడ్డి తో కలిసి పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆర్ఎస్ రెడ్డి పాల్గొన్నారు. సర్ ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించి, ప్రతి అర్హుడైన ఓటరు ఈ ప్రక్రియలో భాగస్వామి కావాలనే లక్ష్యంతో నిర్వహించిన ప్రచార రథాల ప్రారంభ కార్యక్రమంలో మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రతి పౌరునికి అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు అని, దానిని పరిరక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ సర్ ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొని తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రచార రథాల ద్వారా పట్టణాలు, కాలనీలు, గ్రామాలు, వార్డులు తదితర ప్రాంతాల్లో ప్రజలకు సర్ ప్రక్రియపై పూర్తి సమాచారం అందిస్తూ, సందేహాలను నివృత్తి చేసి, అర్హులైన ప్రతి ఓటరు నమోదు అయ్యేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మహిపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గడిల శ్రీకాంత్ గౌడ్, పటాన్చెరు మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, కుమార్ యాదవ్, విజయ్, యాదగిరి యాదవ్, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఆలూర్‌లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం.

ఆర్మూర్,జులై:23,మన సాక్షి




ప్రధానమంత్రి నివాసం ముందు కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన నిరసన చర్యలను మరియు వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ భారతీయ జనతా పార్టీ (భాజపా) ఆలూర్ గాంధీ చౌక్ వద్ద మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేసి, నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా భాజపా స్థానిక మండల అధ్యక్షులు సూర శ్రీకాంత్,నాయకులు మాట్లాడుతూ,నిన్న ఢిల్లీలో ప్రధాని నివాసం ముందు రాహుల్ గాంధీ చేపట్టిన నిరసనలు,ధర్నాలు అన్యాయమైనవని,ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధంగా ఉన్నాయని మండిపడ్డారు. దేశంలో నెలకొన్న పలు సవాళ్లను ప్రధాని మోదీ ధీటుగా ఎదుర్కొంటుంటే,దానిని సహించలేక కాంగ్రెస్ పార్టీ ఇటువంటి కుతంత్రాలకు దిగుతోందని విమర్శించారు. నిరసన తెలపడం అనేది ప్రజాస్వామ్యంలో పౌరుల హక్కు అని, కానీ దేశ ప్రధాని ఇంటి వద్ద ఇటువంటి దిగజారుడు చర్యలకు పాల్పడటం ప్రజాస్వామ్య విలువలను కాలరాయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాసమస్యలు లేదా విధానాలపై విమర్శలు ఉంటే,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీలుగా లోక్‌సభలో ప్రశ్నించి హక్కులను సాధించుకోవాలని, అంతేకానీ పత్రికలు, మీడియాలో ప్రచారం కోసం ఇటువంటి చిల్లర, పిల్లచేష్టలకు దిగడం సమంజసం కాదని హితవు పలికారు. ప్రధాని నివాసాన్ని ముట్టడించడం లేదా అసాంఘిక శక్తులను, ఇతర పార్టీలను ప్రోత్సహిస్తూ దేశంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నాలను బిజెపి సహించేది లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకులు ముందుగా తెలంగాణ రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలపైన, రైతులు, విద్యార్థులు, యువతకు చేసిన వాగ్దానాల అమలుపైన దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. నీట్ (చీజుజు) పరీక్షల ఫలితాల విషయంలో స్పష్టత వచ్చి, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నప్పటికీ, కేవలం రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ అనవసర గందరగోళాన్ని సృష్టిస్తోందని ఆరోపించారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఉన్న శ్రద్ధను కాంగ్రెస్ నాయకత్వం నిరూపించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ భావజాలం, వైఖరిపై ప్రజలు ఇప్పటికే స్పష్టతతో ఉన్నారని, భవిష్యత్తులో ఇటువంటి నిరసన చర్యలు పునరావృతమైతే కాంగ్రెస్ నాయకులను రోడ్లపై తిరగనివ్వమని భాజపా నాయకులు హెచ్చరించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ విధానాలకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని, తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీకి అధికారం దూరం కావడం ఖాయమని ఆలూర్ మండల బిజెపి నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఆలూర్ మండల అధ్యక్షులు సుర శ్రీకాంత్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గిరీష్ రాష్ట్ర నాయకులు యాదగిరి ప్రధాన కార్యదర్శి హరీష్ జిల్లా నాయకులు సుభాష్ సురేష్ ఓబీసీ అధ్యక్షులు మల్లయ్య మండల కార్యవర్గ సభ్యులు గణేష్ సురేష్ గౌడ్ అజయ్ రమేష్ సువర్ణదశగౌడ్ మహేష్ సంతోష్ అజిత్, మార్కంటి గంగాధర్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు చేయాలి

నారాయణపేట టౌన్, జూలై 23 మనసాక్షి :-




ఎల్ నినో వాతావరణ పరిస్థితులలో రైతులు వ్యవసాయ ప్రత్యామ్నాయ పంటల సాగు పై అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక తెలిపారు.

గురువారం సింగారం కూడలి దగ్గర ఉన్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఎల్ నినో వాతావరణ పరిస్థితులపై రైతులకు అవగాహన కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ ద్వారా తయారు చేయబడ్డ ఎల్ నినో నేపథ్యంలో పంటల ప్రణాళికలు పుస్తకాన్నీ ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ

ఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావం కారణంగా సాధారణం కంటే తక్కువ వర్షపాతం, అధిక ఉష్ణోగ్రతలు, వర్షాల పంపిణీలో అసమానతలు ఏర్పడే అవకాశం ఉందనీ. ఈ పరిస్థితుల్లో ప్రతి రైతు ముందస్తు ప్రణాళికతో వ్యవసాయం చేపట్టడం అవసరం అన్నారు.

వాతావరణ శాఖ విడుదల చేసే అంచనాలను ఎప్పటికప్పుడు గమనించి వ్యవసాయ పనులను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని తెలిపారు. ఆలస్యంగా వర్షాలు వచ్చినట్లయితే తక్కువ కాలవ్యవధి గల మరియు కరువు తట్టుకునే పంట రకాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను రైతులుజిల్లా కలెక్టర్ దృష్టికి తెచ్చారు. వారి సమస్యలు విని, సమస్యలు పరిష్కరిస్తాం అని రైతులకు భరోసా ఇచ్చారు.

రైతు శాస్త్రవేత్త డాక్టర్ సత్య నారాయణ మాట్లాడుతూ వివిధ పంటలలో సస్య రక్షణ చర్యల గురించి, అలాగే ఎల్ నినో వాతావరణ పరిస్థితుల్లో రైతులు చెప్పల్సిన చర్యల గురించి, నానో యూరియా, నానో డి ఏ పి వాడకం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సదాశివరెడ్డి, , జిల్లా వ్యవసాయ అధికారి సక్రియా నాయక్, ఉద్యాన శాఖ అధికారి సాయిబాబా, శాస్త్రవేత్తలు ,గ్రోమోర్ అధికారి ఇతర అధికారులు, రైతులు, గ్రోమోర్ కంపెనీ వారు పాల్గొన్నారు.

# మదనపల్లె నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ప్రక్రియ

రామసముద్రం జులై 23 మనసాక్షి



అన్నమయ్య జిల్లా 164--మదనపల్లె అసెంబ్లీ నియోజకవర్గంలో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ -- సర్ ) ప్రక్రియలో వేలాది మంది ఓటర్ల వివరాల్లో లాజికల్ డిస్క్రిపెన్సీలు కనిపిస్తున్న నేపథ్యంలో, ఈ సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని సబ్ కలెక్టర్ మరియు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈ ఆర్ ఓ )కు మదనపల్లె నియోజకవర్గం ఇంచార్జ్ నిసార్ అహమద్ ఆధ్వర్యంలో వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నిసార్ అహమద్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ ధృవీకరణ సమయంలో అనేక మంది ఓటర్ల వివరాల్లో సంబంధాల విషయంలో సాఫ్ట్‌వేర్ ద్వారా అసాధారణ హెచ్చరికలు కనిపిస్తున్నాయని, ఒకే వ్యక్తిని పలువురు తమ తండ్రిగా చూపించడం, తాత--మనవళ్ల మధ్య వయస్సు వ్యత్యాసం 40 సంవత్సరాల కంటే తక్కువగా నమోదవడం వంటి అసంబద్ధ సంబంధాలు నమోదవుతున్నాయని , ఇవి వ్యక్తిగత తప్పిదాలు కాకుండా, డేటా మైగ్రేషన్ లేదా సాఫ్ట్‌వేర్ మ్యాపింగ్ లోపాల వల్ల ఏర్పడి ఉండే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

అందుబాటులో ఉన్న రీ-వెరిఫికేషన్ వివరాల ప్రకారం, 164--మదనపల్లె నియోజకవర్గంలోని ప్రతి పోలింగ్ స్టేషన్‌లో ఈ లాజికల్ డిస్క్రిపెన్సీలు నమోదయ్యాయి. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో 100 మందికి పైగా ఓటర్ల వివరాలు అనామలీలతో గుర్తించబడ్డాయని, మదనపల్లె పట్టణ పరిధిలోని 111 పోలింగ్ స్టేషన్లలో మొత్తం 41,833 అనామలీ రికార్డులు నమోదయ్యాయని, ఒక్కో పోలింగ్ స్టేషన్‌లో 130 నుంచి 763 వరకు అనామలీ కేసులు ఉండటం సమస్య తీవ్రతను స్పష్టంగా తెలియజేస్తోందని అర్హులైన ఓటర్లు నష్టపోకూడదని అధికారులు తగు చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు.

వై ఎస్ ఆర్ సి పి మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి ఎస్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల వల్ల నిజమైన ఓటర్లలో తీవ్ర ఆందోళన నెలకొందని కేవలం సాఫ్ట్‌వేర్‌లో కనిపిస్తున్న అనామలీల ఆధారంగా తమ పేర్లు ఓటర్ల జాబితా నుంచి తొలగించబడతాయేమో, పెండింగ్‌లో ఉంచబడతాయేమో అనే భయంతో ప్రజలు ఉన్నారని, భారత ఎన్నికల సంఘం టోల్ ఫ్రీ నంబర్ 1950 కు ఇ సి ఐ స్పేస్ ఇచ్చి తమ ఎపిక్ కార్డు నంబర్ ను నమోదుచేసి ఎస్ ఎం ఎస్ పంపితే ఎన్యుమరేషన్ వివరాలు తెలుస్తాయని అన్నారు. అలా కాకపోతే తక్షణమే సంబంధిత బి ఎల్ ఓ లను లేక బి ఎల్ ఏ లను సంప్రదించాలని కోరారు.

తమ వినతికి

సానుకూలంగా స్పందించిన సబ్ కలెక్టర్ అనుమానాస్పద జాబితాలో పేరు ఉన్న వారు ఆందోళన చెందవద్దని, ఇప్పటికే 40000 మంది పేర్లు సరిచేయడం జరిగిందని, అర్హులైన వారి పేర్లు డ్రాఫ్ట్ ఓటర్ లిస్టులో పొందుపరచడం జరుగుతుందని చెప్పారని నాయకులు సంతృప్తి వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి ఎస్ రెడ్డి, నాయకులు యూనస్, ఎన్. నవాజ్, అబ్దుల్లా, యాసిన్, సాధిక్, అన్సర్, షేక్ జబి తదితరులు పాల్గొన్నారు.

# భూమి రీ సర్వే పరిశీలించిన కలెక్టర్

ధర్మారం,జులై,23,మన సాక్షి,



పెద్దపల్లి, ధర్మారం, జూలపల్లి మండలాల్లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ప్రభుత్వ శాఖల పనితీరు క్షేత్రస్థాయిలో మెరుగుపడి ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన సేవలు అందేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు.

గురువారం పెద్దపల్లి, ధర్మారం, జూలపల్లి మండలాల్లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ పెద్దపల్లి పట్టణంలోని ప్రగతి నగర్ ఎంపీపీఎస్ పాఠశాల, ప్రభుత్వ సమీకృత సంక్షేమ బాలికల హాస్టల్ సముదాయం, పెద్దపల్లి మండలంలోని బ్రాహ్మణపల్లి ఎం.పీ.పీ.ఎస్, జడ్పీ.హెచ్.ఎస్, అంగన్‌వాడీ కేంద్రం, రాగినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రాగినేడు జడ్పీ.హెచ్.ఎస్, బొంపల్లి జడ్పీ.హెచ్.ఎస్ ప్రాథమిక పాఠశాల, ధర్మారం మండలంలోని పైడి చింతలపల్లి గ్రామంలో జరుగుతున్న భూముల రీ సర్వే,ధర్మారం మండలంలోని పైడి చింతలపల్లి గ్రామంలో జరుగుతున్న భూముల రీ సర్వేను పరిశీలించిన కలెక్టర్ రీ సర్వే ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. గ్రామసభల ద్వారా రైతులకు రీ సర్వే ప్రయోజనాలను వివరించి ప్రజల పూర్తి సహకారంతో ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు. జూలపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ రెవెన్యూ శాఖలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, ఇతర పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు జాప్యం లేకుండా పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించడం ప్రతి అధికారికి బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో సంబంధిత శాఖల అధికారులు, మండల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీజేవైఎం మండల అధ్యక్షుడి ఎన్నిక ఏకగ్రీవం

వెల్దండ జూలై 23 (మన సాక్షి)



: వెల్దండ మండల కేంద్రంలోని భారతీయ జనతా యువమోర్చా బలోపేతానికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు బాణావత్ అరున్ కుమార్, దళిత మోర్చా అధ్యక్షులు కొమ్ము రామకృష్ణలు అన్నారు. మండల పార్టీ ఆధ్వర్యంలో జాతీయ నాయకులు మంగ్య నాయక్ మరియు మండల అధ్యక్షులు యాదగిరి ఆధ్వర్యంలో వెల్దండ మండల బీజేవైఎం అధ్యక్షులుగా బాణావత్ అరుణ్ కుమారు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ జాతీయ రాజకీయల్లో కాంగ్రెస్ అవలంబిస్తున్న విధానాలను ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో మరోమారు నరేంద్ర మోడీకి ప్రజలు జై కొట్టనున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ జంగయ్య యాదవ్ సింగల్ విండో వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి జంగయ్య వార్డు నెంబర్ సభ్యులు యువ నాయకుడు కంఠం రవి తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ నడింపల్లెలో పలు అభివృద్ధి పనులు ప్రారంభం

ఎమ్మెల్యే షాజాహాన్ బాషాకు ఘనంగా స్వాగతం పలికిన టిడిపి నాయకులు

రామసముద్రం జులై 23మనసాక్షి

అన్నమయ్య జిల్లా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా రైతుల పశువుల అభివృద్ధి కోసం చేపట్టిన గోకులం షెడ్ల నిర్మాణాల వల్ల రైతులకు ఎంతో ప్రయోజనం ఉందని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు, గురువారం మండలం లోని ఆర్ నడింపల్లె గ్రామ పంచాయతీలో పర్యటించారు, ఎమ్మెల్యే కు భానాసంచాలు కాలుస్తూ శాలువ కప్పి గజ మాలవేసి ఘనంగా స్వాగతం పలికిన వాలేప్ప గారి రమేష్ రెడ్డి, డాక్టర్ జి. శివకుమార్ రెడ్డి, వి. సురేష్ స్వాగతం పలికారు,నడింపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన గోకులం షెడ్డు ను ఏపీవో మాధవి టిడిపి పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ప్రారంభించారు, అలాగే ఎగువ నల్లప్పగారి పల్లె గ్రామంలో తాగునీటి బోర్ నుఎమ్మెల్యే షాజాహాన్ బాషా,తాహిసీల్దార్ మహ్మద్ అజారుద్దీన్ ఎంపిడిఓ లతీఫ్ ఖాన్, పంచాయతీ సెక్రటరీ సాకమ్మ మండల టిడిపి నాయకులు తాగు నీటి మోటార్ కు పూజలు చేసి ఎమ్మెల్యే బోర్ మోటార్ స్టాటర్ ప్రారంభించారు. గ్రామానికి తాగునీటి సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం, పాడి పశువుల అభివృద్ధి కోసం రాయితీ కింద గోకులం షెడ్డులను పశుగ్రాసాన్ని కూడా అందిస్తుందని,గ్రామాల్లో తాగునీటి కష్టాలు పడుకున్న ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు గ్రామాల్లో నీటి సమస్యలు ఉంటే అధికారులకు తెలియపరచండి వెంటనే నీటి సమస్యలు తీరుస్తానని అన్నారు,అహర్నిశలు ఏపీ రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేస్తున్న ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఏపీ ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు, ఈ ప్రారంభోత్సవం లో పాల్గొన్నా ఎమ్మెల్యే షాజహాన్ బాషా,అధికారులు తాహిసీల్దార్ మహ్మద్ అజారుద్దీన్, ఎంపిడిఓ లతీఫ్ ఖాన్,

ఏ ఇ మస్తాన్ వల్లి వి. రమేష్,మాజీ జడ్పీటీసీ మునివెంకటస్వామీ పెద్దిరెడ్డి, శివారెడ్డి,చిన్ను స్వామి రూపేష్ రెడ్డి,జి. శివకుమార్ రెడ్డి,కాంట్రాక్టర్ మహేష్ రెడ్డి హోటల్ నారయణ స్వామి మాలమహానాడు అధ్యక్షులు టి. కృష్ణప్ప,జావెద్, అన్సర్ బాషా,టిడిపి మైనారిటీ నాయకుడు వాహిద్,రామిరెడ్డి,బిసి నాయకులు రెడ్డెప్ప,జనార్ధన, సురేష్, పంచాయతీ సెక్రటరీ సాకమ్మ వసీం,అధికారులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత ఆన్‌లైన్ ఐవిఎఫ్ కన్సల్టేషన్ శిబిరాన్ని వినియోగించుకోండి

ఆమనగల్లు,జులై 23 మనసాక్షి:




గ్రామీణ మారుమూల ప్రాంతాల్లో సంతానలేమి సమస్యతో బాధపడుతున్న దంపతులకు నిపుణులైన ఫెర్టిలిటీ వైద్య సేవలను చేరువ చేయాలనే లక్ష్యంతో ఆర్ఎక్స్ పర్ట్ డిజిటల్ క్లినిక్స్ మామ్ ఐవిఎఫ్ సెంటర్ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 28న ఉచిత ఆన్‌లైన్ ఐ వి ఎఫ్ కన్సల్టేషన్ శిబిరం నిర్వహించ నున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరంలో గర్భధారణ సమస్యలు ఫెర్టిలిటీ పరీక్షలు, ఐవిఎఫ్ చికిత్సకు సంబంధించిన అంశాలపై ప్రముఖ ఫెర్టిలిటీ నిపుణురాలు డా.పూర్ణిమ దుర్గ మరియు ఆమె వైద్య బృందం ఆన్‌లైన్ ద్వారా దంపతులకు సలహాలు అందించనున్నారు. హైదరాబాద్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండానే ఆర్ఎక్స్ పార్ట్ టెలీమెడిసిన్ వేదిక ద్వారా నిపుణులను నేరుగా సంప్రదించే అవకాశం కల్పించారు. శిబిరానికి రిజిస్ట్రేషన్లు ఇప్పటికే ప్రారంభమైనట్లు తెలిపారు. ఆసక్తి గల దంపతులు తమకు సమీపంలోని ఆర్ఎక్స్ పర్ట్ డిజిటల్ క్లినిక్‌లో నమోదు చేసుకోవచ్చని అక్కడ కోఆర్డినేటర్లు పూర్తి వివరాలు అందించి ఆన్‌లైన్ కన్సల్టేషన్‌కు అపాయింట్‌మెంట్‌ను ఖరారు చేస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డి.ఆర్. పట్నాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని దంపతులు దూరం, సమయం, అధిక వైద్య ఖర్చుల కారణంగా ఫెర్టిలిటీ నిపుణులను సంప్రదించలేకపోతున్నారని, సాంకేతికత ద్వారా నాణ్యమైన ఐ వి ఎఫ్ వైద్య సేవలను వారి వద్దకే తీసుకెళ్లాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆసక్తి గల దంపతులు వెంటనే నమోదు చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

# దేశాభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకం

కరీంనగర్ జులై 23, మనసాక్షి :



కార్మిక శక్తియే నిజమైన జాతీయ శక్తి అని, కార్మికులంతా అంకితభావంతో, దేశభక్తితో విధులను నిర్వర్తించాలని భారతీయ వైద్య విక్రయ ప్రతినిధుల యూనియన్ (బి.ఎం.ఎస్.ఆర్.యు.) రాష్ట్ర అధ్యక్షులు పప్పుల సురేష్ పిలుపునిచ్చారు. బి.ఎం.ఎస్. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక అంబేద్కర్ నగర్ కూడలిలో బి.ఎం.ఎస్.ఆర్.యు. ఆధ్వర్యంలో ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు పప్పుల సురేష్ జెండా ఆవిష్కరించి, యూనియన్ సిద్ధాంతాలను కార్యకర్తలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ'దేశాభివృద్ధిలో కార్మిక వర్గం పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. ఏ రంగానికి చెందిన కార్మికులైనా దేశభక్తితో పనిచేస్తేనే ఆ అభివృద్ధి ఫలాలు సమాజానికి అందుతాయన్నారు. దేశం బాగుంటే పరిశ్రమ బాగుంటుంది, పరిశ్రమ బాగుంటే కార్మికుడు బాగుంటాడు అనే చక్రంలా ఈ వ్యవస్థ సాగుతుందని, అప్పుడే దేశం ప్రగతి పథంలో పయనిస్తుందని వివరించారు. రాజకీయాలకు అతీతంగా, ప్రత్యేక సిద్ధాంతాలతో పనిచేస్తున్న భారతీయ కార్మిక సంఘం (బి.ఎం.ఎస్.) ప్రపంచంలోనే అతిపెద్ద కార్మిక సంఘంగా అవతరించిందని పేర్కొన్నారు. ఇటువంటి గొప్ప సంఘంలో కార్యకర్తలుగా కొనసాగడం ప్రతి ఒక్కరికీ గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఎం.ఎస్. జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్, కార్యదర్శి తొర్తి శ్రీనివాస్, బి.ఎం.ఎస్.ఆర్.యు. జిల్లా నాయకులు ఆముదుర్తి రవి, క్యాతం శ్రీనివాస్, నల్ల నవీన్, గోవిందుల సతీష్, మాదాసు విక్రమ్, వెంకటరమణ, సుల్తాన్, నక్క అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# మచ్చర్ల గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నరేష్ గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక

ఆలూర్, జూలై:23,మన సాక్షి



ఆలూర్ మండలం మచ్చర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా జగ్గారి నరేష్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామంలో పార్టీ బలోపేతానికి, ప్రజల సమస్యలపై పోరాడేందుకు నరేష్ గౌడ్ నాయకత్వం ఎంతో అవసరమని పార్టీ శ్రేణులు ఏకగ్రీవంగా ఈ నిర్ణయం తీసుకున్నాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు వినయ్ రెడ్డి మచ్చర్ల గ్రామానికి విచ్చేసి, నూతనంగా ఎన్నికైన గ్రామ అధ్యక్షుడు నరేష్ గౌడ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఆయనకు శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. వినయ్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వినయ్ రెడ్డి మాట్లాడుతూ...ప్రజా సమస్యలు,గ్రామ సమస్యలు మొదటగా స్థానిక స్థాయి నుంచే వెలుగులోకి వస్తాయని,వాటిని గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా నూతన కమిటీ బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను మరియు అభిమానులను అందరినీ కలుపుకొని, ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆలూరు మండల అధ్యక్షులు ప్రమోద్,రాష్ట్ర నాయకులు జితేందర్ రెడ్డి డైరెక్టర్ ఉషాన్న సంజీవ్ జీవన్ నారాయణ పస్కా నర్సయ్య మార్క్ సమీర్ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా భద్రత మా బాధ్యత

**చౌటుప్పల్, జూలై 23,మన సాక్షి:**



ధర్మోజీగూడెం గ్రామంలోని సైనర్జీ కంపెనీ ప్రాంగణంలో మహిళల భద్రత,హక్కులు స్వీయ రక్షణ పై అవగాహన కల్పించేందుకు కార్యక్రమం నిర్వహించబడింది. ?ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఇన్‌స్పెక్టర్ జి. మన్మథ్ కుమార్ హాజరై మహిళలు అప్రమత్తంగా ఉండడం, అత్యవసర పరిస్థితుల్లో పోలీసు సహాయం పొందే విధానం,మహిళల భద్రతకు సంబంధించిన చట్టాలు, సైబర్ నేరాల నుండి రక్షణ అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్ల వినియోగంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు భద్రతా సూచనలు తెలుసుకొని సందేహాలను నివృత్తి చేసుకున్నారు. మహిళల భద్రత కోసం అవగాహన, ఆత్మవిశ్వాసం,సమయానికి పోలీసులను సంప్రదించడం ఎంతో ముఖ్యమని ఆయన సూచించారు.

# డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం

మున్సిపల్ చైర్మన్ నివేదిత

**సూర్యాపేట జులై 23 మనసాక్షి**



డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడమే మున్సిపాలిటీ లక్ష్యమని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రం 24వ వార్డు సీతారాంపురం చర్చి సమీపంలో సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా, పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా సీసీ డ్రైన్ నిర్మాణాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు.నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజల సహకారంతో ప్రతి వార్డులో అవసరమైన అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మన్నెం అరుణ మల్లేష్, కాంగ్రెస్ నాయకులు, కాంట్రాక్టర్ కోలా నాగరాజు, లక్ష్మణ్,మనోహర్, నరేష్, నాగయ్య, సందీప్, ఆశ, సైదులు, చక్రం బబ్లు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ నిరసన ధర్నా



**చింతపల్లి, 22 మనసాక్షి..**

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అరెస్టు చేసిన చర్యను ఖండిస్తూ చింతపల్లి మండల కేంద్రం లోని ఎక్స్ రోడ్డు వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం పెద్ద ఎత్తున ధర్నా నిరసన కార్యక్రమం జరిగింది. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జటావత్ హరి నాయక్ తో పాటు, పలువురు జిల్లా నాయకులు మాట్లాడు తూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్ష గొంతు నొక్కుతోందని నాయకులు ఆరోపించారు. కాంగ్రెస్ జెండాలు చేతపట్టి రోడ్డుపై బైఠాయించిన కార్యకర్తలు “రాహుల్ గాంధీని వెంటనే విడుదల చేయాలి”, “ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి” అంటూ నినాదాలు చేశారు.

కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్నందుకే రాహుల్ గాంధీని కక్ష సాధింపు చర్యలతో అరెస్టు చేశారని నాయకులు మండిపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవించకుండా నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తున్నారని విమర్శించారు.నిరసన కారణంగా కొంతసేపు చింతపల్లి ఎక్స్ రోడ్డు వద్ద వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జటావ త్ హరి నాయక్ మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్,మాజీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణ్ జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, కాసారం శ్రీనివాస్, మడీగ మల్లేష్ యాదవ్, గోవిందు రవి వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు , అనంతల శ్రీనివాస్ గౌడ్, ముదం మల్లేష్ గౌడ్, కొండల్ యాదవ్ ఊజ్జిని నరేందర్ రావు ,గ్రామ శాఖ అధ్యక్షులు, జిల్లా నాయకులు, యూత్ అధ్యక్షులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చామల కిరణ్ కుమార్ రెడ్డి దినోత్సవం

**తుంగతుర్తి మన సాక్షి : జూలై 23..**



తుంగతుర్తి మండల పరిధిలోని తెలంగాణ చౌరస్తాలో భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన సందర్భంగా పలు గ్రామాల నుండి మండల స్థాయిలో ఆయన జన్మదిన ఘనంగా జరుపుకున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే పార్లమెంటులో ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న భువనగిరి పార్లమెంటు సభ్యులు ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పార్టీలో బలమైన శక్తిగా అహర్నిశలు కృషి చేస్తూ యూత్ కాంగ్రెస్ నుండి గత 40 సంవత్సరాలు ఎన్నో సేవలు అందిస్తూ కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తున్న పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదినోత్సవాన్ని కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ సీనియర్ కాంగ్రెస్ నాయకులతో ఘనంగా జరుపుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంగలు గోవర్ధన్ బండ రామారం సర్పంచి నరేష్ గ్రామ శాఖ అధ్యక్షులు రాంబాబు ప్రవీణ్ రెడ్డి వెంకన్న భాస్కర్ సుమన్ భిక్షం నర్సిరెడ్డి పలువురు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచులు గ్రామ శాఖ అధ్యక్షులు ఎన్ ఎస్ వి ఐ యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సూర్యాపేటకు బుల్లెట్ రైల్వే లైన్ సాధించేంతవరకు పోరాడాలి.

ఎం సిపిఐ యూ కేంద్ర కమిటీ సభ్యులు వరి కుప్పల వెంకన్న

**సూర్యాపేట జులై 23 మనసాక్షి**




కేంద్ర ప్రభుత్వం శంషాబాద్ నుండి సూర్యాపేట మీదుగా చెన్నై వరకు రైల్వే లైను వేస్తామని మొదట ప్రకటించిన జీవోను అమలు చేయాలని ఎం సిపిఐ యూ కేంద్ర కమిటీ సభ్యులు వరికుప్పల వెంకన్న అన్నారు.ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయంలో షేక్ నజీర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పుడు మూడుసార్లు మిర్యాలగూడ పార్లమెంటు సభ్యులుగా ఎన్నికైన భీమిరెడ్డి నరసింహారెడ్డి ప్రజల అవసరాల నిమిత్తం పార్లమెంట్లో కొట్లాడి బీబీనగర్ నుండి రామన్నపేట చిట్యాల నడుకుడి వరకు రైలు మార్గం పొడిగించారాని అన్నారు.స్వాతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు 42 మంది రైల్వే శాఖ మంత్రులు మారిన 8 మంది ఎంపీలు మారిన మన సూర్యాపేట ప్రజలు రైల్వే లైన్ ను సాధించుకోలేకపోయమని,కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన శంషాబాద్ నుండి సూర్యాపేట మీదుగా చెన్నై వరకు ప్రకటించిన రైల్వే లైనును రాజకీయ పార్టీలకు అతీతంగా అందరము కలిసి భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విధంగా సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ వచ్చేంతవరకు పోరాడాలని పిలుపునిచ్చారుఈ సమావేశంలో పార్టీ నాయకులు ఏపూరి సోమన్న . శ్రీనివాస్. నలుగురి రమేష్. కందుకూరి మహేష్ .వేముల పెద నర్సయ్య. బచ్చు కోటయ్య. మోరపాక ఉగ్రయ్య. లింగంపల్లి రాజు. ఓంకార్. శ్రీరామోజు ఉమేష్. వైభవ్ తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**వెల్దండ జూలై 23 మన సాక్షి :**

వెల్దండ మండల పరిధిలోని పోచమ్మ గడ్డ తండాలో ఎల్బీనగర్ కామినేని ఆసుపత్రి వారి సౌజన్యంతో గ్రామ సర్పంచ్ మహిపాల్ నాయక్, కామినేని ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సాత్వికల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైందని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరానికి హాజరైన సుమారు 150 మంది గ్రామస్తులకు బిపి,షుగర్ కంటికి సంబంధించిన ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన రోగులకు ఉచిత మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామీణ పేదల ఆరోగ్యం కోసం కామినేని ఆసుపత్రి వారి కృషి అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, కామినేని ఆసుపత్రి సీనియర్ ఎగ్జిక్యూటివ్ కే దేవేందర్ గౌడ్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువత ఆక్రోశానికి..సమాధానమేదీ?

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం ప్రారంభం అయ్యాయి. వరుసగా నాలుగోరోజు కూడా ఉభయ సభల్లో గందరగోళం నెలకొంది. సమావేశాలు సజావుగా సాగడం లేదు. నీట్ లీకేజీపై ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో కాక్రోచ్ జనతాపార్టీ ఆందోళనలకు దిగింది. నీట్ లీకేజీకి బాధ్యతగా కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో సంసద్ చలో ఆందోళనకు పిలుపునిచ్చింది. వారి ఆందోళనలో వందశాతం న్యాయం ఉంది. ఎందుకంటే పరీక్షలను కూడా సక్రమంగా నిర్వహించలేని అసమర్థులు...పాలకులు అయినప్పుడు ప్రజలు స్పందిస్తారు. నిలదీస్తారు. నీట్ పరీక్ష వల్ల జరిగిన గందరోగళం ఎందరినో బలితీసుకుంది. ఎందరో తల్లిదండ్రులు క్షోభకు గురయ్యారు. దీనిని ఓ చిన్న సమస్యగా ప్రభుత్వం భావించి ఉండవచ్చు. కానీ విద్యార్థులకు మాత్రం ఇది జీవన్మరణ సమస్య. ఇకపోతే నాలుగు రోజులుగా గందరగోళం జరుగుతున్నా ప్రధాని మోడీ మౌనం వీడడం లేదు. కేవలం ఎక్స్ వేదికగా కఠినంగా వ్యవహరిస్తామని, నీట్ దోషుల కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేస్తామని ప్రకటించి చేతులు దులుపుకున్నారు. దేశంలో ఓ పెద్ద ఆందోళన జరుగుతంటే ఇదేనా ప్రధానిగా ఉన్న వ్యక్తి చేయాల్సిన పని. మణిపూర్ అల్లర్లు, ఢిల్లీలో రైతుల ఆందోళన, నీట్ పరీక్షా పేపర్ లీకేజీ, అయోధ్య విరాళాల చోరీ..ఇటీవల వరుసగా జరిగిన సంఘటనలు దేశాన్ని కుదిపేస్తున్నాయి. వీటిపై పార్లమెంటులో చర్చించడం జరగాలి. ప్రధాని మోడీ మౌనం వీడి పార్లమెంట్‌కు వచ్చి, నేరుగా సమాధానం చెప్పాల్సిన ముఖ్యమైన అంశాలు. దివంగత ప్రధాని మన్మోహన్ సింగ్‌ను మౌనమునిగా విమర్శించిన మోడీ ఇప్పుడు అంతకు మించి మౌనంగా మారారు. పార్లమెంట్ జరుగుతన్నా రాకుండా చోద్యం చూస్తూ ఎక్స్‌లో పోస్టులు పెట్టడం సరికాదు. ఇక్కడ సమాధానం చెప్పడం అంటే దేశప్రజలకు సమాధానం చేరవేయడంగా గుర్తించాలి. బాధ్యతగల ప్రధానిగా మోడీ పార్లమెంట్‌కు వచ్చి సమాధానం ఇవ్వాలి. కానీ అలా జరగడం లేదు. ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి లేదు. ఆయన వందిమాగధులు ఇదంతా విపక్షాలతో తమకున్న పంచాయితీలాగా సవాళ్లు విసరుతున్నారు. దేశం తీవ్ర ఆందోళనలో ఉంటే ఇదేనా పాలక పార్టీ వ్యవహరించే తీరు. ఇకపోతే దేశంలోని వ్యవస్థల్లో అవినీతి పాతుకుపోయిందనడానికి నీట్ పేపర్ లీకేజీ వంటివి పరాకాష్టగా చూడాలి. అవినీతి అన్నది రాజకీయ నాయకుల హక్కుగా మారింది. ప్రజలను ఏమార్చి, అధికారం చేపట్టగానే, ఓటు బ్యాంకు రాజకీయాలు తప్ప దేశహితం, దేశాన్ని ముందుకు తీసుకుని వెళ్లేందుకు అసవరమైన నిర్ణయాలు తక్కువే జరుగుతున్నాయి. ఇటీవల రామమందిరంలో విరాళాల చోరీ ఘటన తెలిసిందే. అవినీతి కేసుల్లో దోషులకు మరణశిక్ష విధించాలి. అవినీతి సాధారణమేనని సగటు భారత పౌరులు ఆలోచించే పరిస్థితి నెలకొన్నది. దొరికే వరకు కూడా ఇది తప్పు అని కూడా భావించడంలేదు. వ్యవస్థలో అవినీతిని రూపుమాపాలని ప్రభుత్వం నిజంగా భావిస్తే, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి. చట్టాన్ని సవరించాలి. దోషులకు మరణ శిక్ష విధించేలా మార్పులు చేయాలి.

# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం.

**కేతేపల్లి జూలై 23 మనసాక్షి.**



కేతేపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు పిట్టల వెంకట్ ఆధ్వర్యంలో గురువారం రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట్ విద్యార్థుల ముసుగులో రాహుల్ గాంధీ దేశ విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నాడని, రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటున్నాడని ఆయన విమర్శించారు. మహిళా జర్నలిస్టులపై పోలీసులపై దాడులు చేపిస్తున్నాడని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకురాలు అయిత గోని అనిత, సీనియర్ నాయకులు, తాడోజు నరసింహ చారి , మండల ఉపాధ్యక్షురాలు సమ్మెట విజయలక్ష్మి , వీరబోయిన నాగయ్య ,నూకల సంధ్య , మండల ప్రధాన కార్యదర్శి ఇరగ దిండ్ల పద్మ , కోశాధికారి తోవిటి అఖిల్ , మండల కార్యవర్గ సభ్యులు లింగాల సత్తయ్య, సీనియర్ నాయకులు అయిత గోని శేఖర్, తదితరులు పాల్గొన్నారు

# గుర్రంపోడులో కాంగ్రెస్ భారీ ధర్నా



**గుర్రంపోడు, జూలై23, మన సాక్షి :**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అక్రమ అరెస్టును నిరసిస్తూ, దేశంలో ‘నీట్’ పరీక్ష అక్రమాలపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని తప్పుబడుతూ నల్గొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ శాంతియుత నిరసన ప్రదర్శన చేపట్టారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ ప్రజాదరణను చూసి ఓర్వలేకే కేంద్రం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు దిగుతోందని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష లీకేజీలతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును మోదీ ప్రభుత్వం నాశనం చేసిందని ధ్వజమెత్తారు. ప్రతిపక్షాల గొంతు నొక్కే ఇలాంటి బెదిరింపులకు కాంగ్రెస్ భయపడదని, ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొమ్ము శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు గాలి రవికుమార్, మాజీ ఎంపీపీ చనమల్ల మాధవి జగదీశ్వర్ రెడ్డి, చనమల్ల యాదవ రెడ్డి, కుప్ప అమరేందర్, మేడి వెంకన్న, మాజీ ఎంపీటీసీ ఆవుల వెంకన్న, వలిశెట్టి మధు, సర్పంచులు మారపాక శంకర్, మారపాక నరేందర్, వెలగపూడి రాంబాబు రావు, గుండెబోయిన కిరణ్ కుమార్, మేకల సత్యనారాయణ, దాసరి సైదులు, కస్తూరి సురేష్, పందుల రమేష్, కట్ర రమేష్, కన్నెబోయిన సత్తయ్య, దాస శంకర్, గడ్డం హనుమాన్ రెడ్డి, వెలుగు యాదయ్య, శివర్ల శేఖర్, కొండమీది వెంకటయ్య, ఎడ్ల నరేష్ మాజీ ప్రజాప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ సెల్ ప్రతినిధులు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రావులపెంటలో" కోతుల బెడద నివారించాలి



**వేములపల్లి,జూలై 23, మన సాక్షి:**

మండలంలోని రావులపెంట గ్రామంలో రోజురోజుకూ పెరుగుతున్న కోతుల బెడదను నివారించాలని కోరుతూ గురువారం జై భీమ్ యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ సందరబోయిన చంద్రయ్య,పంచాయతీ కార్యదర్శి బంటు మహేష్ లకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ..గ్రామంలో కోతుల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,చిన్నపిల్లలు,వృద్ధులు బయటకు వెళ్లేందుకు భయపడుతున్నారని తెలిపారు. ఇళ్లలోకి చొరబడి ఆహార పదార్థాలు,పండ్లు,కూరగాయలను నాశనం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామ ప్రజల భద్రత దృష్ట్యా సంబంధిత అటవీ శాఖ అధికారులతో సమన్వయం చేసి కోతుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వినతిపత్రంలో కోరారు.ఈ కార్యక్రమంలో జైభీమ్ యువజన సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# కేతేపల్లిలో కాంగ్రెస్ పార్టీ ధర్నా

**కేతేపల్లి జూలై 23 మనసాక్షి.**




కేతేపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం రాహుల్ గాంధీ అక్రమ అరెస్ట్ కు నిరసనగా గురువారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నకరికల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజులా మాధవరెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ అరెస్టు అక్రమమని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందని ప్రతిపక్షాల గొంతు నొక్కుతుందని అన్నారు. నీట్ పరీక్ష లీకేజీ కి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎడ్ల ప్రవీణ్, మాజీ అధ్యక్షులు కంపసాటి శ్రీను, సర్పంచులు బీరం జాన్ రెడ్డి, బొజ్జసుందర్, కోట పూర్ణచందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బయ్య ముత్తయ్య, మాందాస్ పరుశరాములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందడి వెంకటరామిరెడ్డి, ఎడ్ల రమేష్, ఆంధ్రయ్య , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ అరెస్టు కు నిరసన

**సంస్థాన్ నారాయణపురం,జులై 23,మన సాక్షి:**



తెలంగాణ కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు ఢిల్లీలో విద్యార్థుల పక్షాన శాంతియుత మార్గంలో నిరసన వ్యక్తం చేస్తూ విద్యార్థుల మీద లాఠీచార్జి నిరసిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టిన ఎఐసిసి నాయకుడు ఎల్ఓపి రాహుల్ గాంధీ ,పార్లమెంట్ సభ్యురాలు ప్రియాంక గాంధీని ఇతర నాయకులను అరెస్టు చేసిన బిజెపి ప్రభుత్వ చర్యలను ప్రతిఘటిస్తూ కాంగ్రెస్ శ్రేణులు గురువారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కరంటోతు శ్రీనివాస్ నాయక్ అధ్యక్షన నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమంలో భాగంగా ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వము కేంద్రంలో ప్రజల హక్కులను హరించి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నదని చెప్పారు. భవిష్యత్ తరాలలో విద్యార్థులను దేశ ద్రోహులుగా చిత్రీకరిస్తూ సోషల్ మీడియాలో బిజెపి పార్టీ నాయకులు చేస్తున్న ఆరోపణలు మంచి పద్ధతి కాదని ఈ సందర్భంగా చెప్పడం జరిగింది. నీట్ పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేయడమైనది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వాంకుడు బుజ్జి నాను నాయక్,జిల్లా నాయకులు మందు గుల బాలకృష్ణ,కత్తుల లక్ష్మయ్య,ఎండి నయీమ్ షరీఫ్ దోనూరు జైపాల్ రెడ్డి,ఏపూరి సతీష్, గుత్తా శేఖర్ రెడ్డి,వెలిజాల రామచంద్రం,భానోత్ కిషన్ నాయక్, ఏర్పుల సుదర్శన్,రతుపల్లి యాదయ్య,వీరమల్ల స్వామి,నర్రి ఐలయ్య,సర్వేల్ సర్పంచ్ చిలక రాజు చందన రాజు,జనగాం సర్పంచ్ లోడె రఘు,గంగ మూల తండా సర్పంచ్ లచ్చు నాయక్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మెగావాత్ రెడ్యా నాయక్,జక్కడి చంద్రారెడ్డి,చిలువేరు శంకర్,గ్రామ శాఖ అధ్యక్షులు బద్దుల మురళి యాదవ్,చిలువేరు కృష్ణ,ఉప్పరగొని యాదయ్య,గుండమల మల్లేష్,బద్దుల యాదగిరి యాదవ్, రేవనపల్లి గోపాల్,ఉప్పరగొని యాదయ్య,ఎండి గౌసుద్దీన్ ఖురేషి, ఈసం శివకుమార్,బానోతు కిరణ్, వడ్ల రాజు,కరంటోతు పాండు,ఎండి యూసఫ్ ఖాన్,ఎండి ముస్తఫా ఖాన్, మాజీ సర్పంచ్ గడ్డం శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# సురక్షిత ప్రయాణానికి ఆర్టీసీ బస్సులే ఉత్తమం

**నకిరేకల్, జులై 23 మనసాక్షి**



సురక్షిత ప్రయాణం కోసం ప్రయాణికులు ఆర్టీసీ బస్సులను ఆదరించాలని నల్లగొండ ఆర్టీసీ డీఎం ఎం.వెంకటరమణ కోరారు. గురువారం నకిరేకల్ నుండి వల్లాల, శాలిగౌరారం, గురజాల, చిత్తలూరు గోల్ మీదుగా నడిచే బస్సులో ఆయన ప్రయాణించి రూట్ సర్వే చేశారు. ఈ సందర్భంగా బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థులు, ప్రయాణికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం శాలిగౌరారంలో విలేకరులతో మాట్లాడుతూ పక్కా రోడ్లు ఉన్న ప్రతి పల్లెకు బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ రూట్ లో రోడ్లు శిథిలావస్థకు చేరడం వల్ల డ్రైవర్లు ఇబ్బంది పడుతున్నారని, ఆయా గ్రామాల సర్పంచులు రోడ్లకు మరమ్మత్తులు చేయిస్తే మరిన్ని బస్సులు వేస్తామని తెలిపారు. మహాలక్ష్మి పథకం వల్ల ఆర్టీసీకి ఆదాయం మెరుగుపడిందని, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవడానికి అన్ని వర్గాల ప్రయాణికులు ఆర్టీసీ బస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి డిపో ట్రాఫిక్ ఇంచార్జ్ (టీఐ-3) సీహెచ్. ఎం. చారి తదితరులు పాల్గొన్నారు.

# మేనిఫెస్టో హామీలను వెంటనే అమలు చేయాలి

## మల్లోజుల శ్రీనివాసచారి.

**చింతపల్లి. జులై 23మన సాక్షి..**



ఉద్యమకారుల ఆశలన్నీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైనే ఆధారపడి ఉన్నాయని, ఎన్నికలలో ఇచ్చిన మేనిఫెస్టోను వెంటనే అమలు చేయాలని తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధన సమితి రాష్ట్ర కోశాధికారి మల్లోజుల శ్రీనివాస చారి కోరారు. గురువారం మాల్ లో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం 60 ఏళ్ల సుదీర్ఘ పోరాటం, వేలాది మంది ఉద్యమకారులు, అమరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిందని అన్నాడు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ఇప్పటికైనా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల ఆందోళనల నేపథ్యంలో ప్రభుత్వం కే.కే. కమిటీని ఏర్పాటు చేసి చర్చలు జరపడం స్వాగతించదగ్గ విషయమని పేర్కొన్నారు. కమిటీ నివేదిక ఆధారంగా ప్రభుత్వం ఉద్యమకారులకు న్యాయం చేస్తుందనే ఆ శాభావం వ్యక్తం చేశారు. మలిదశ ఉద్యమంలో పాల్గొన్న వారందరికీ కేసు లతో సంబంధం లేకుండా గుర్తింపు కల్పించాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో అమరురాలైన బెల్లి లలితక్క మారోజు వీరన్న కోనపురి సాంబశివుడు రాములు మరి ఎంతోమంది ఉద్యమంలో పనిచేసి తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించినటువంటి వారి కుటుంబాలను ఆదుకోవడంలో ప్రభుత్వాలు విఫలమైనాయి కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ఈ అమరుల కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుచున్నామన్నారు. ప్రతి ఉద్యమ కారునికి 250 గజాల ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి ప్రభుత్వ సహా యం అందించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారులను స్వరాష్ట్ర పోరాట యోధులుగా గుర్తించి నెలకు రూ.25 వేల పెన్షన్ మంజూరు చేయాలని అన్నారు. ఉద్యమ నాయకులపై నమోదైన కేసులను ఎత్తివేసి, జైలులో ఉన్న నాయకులను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యమకారుల పిల్లలకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య, రైలు, బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. మహిళ ఉద్య మకారులకు ప్రభుత్వ శాఖల్లో ప్రత్యేక ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం త్వరగా పరిష్కరించాలని, లేకపోతే మరో ఉద్యమానికి దారి తీసే పరిస్థితులు ఏర్పడతాయని మల్లోజుల శ్రీనివాస్ చారి హెచ్చరించారు..

# జాతీయ రహదారి విస్తరణ పనులను త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట జులై 23 మనసాక్షి**



సూర్యాపేట జిల్లా కేంద్రంలో జాతీయ రహదారి 65 (ఎన్ హెచ్ 65) కు సంబంధించి జరుగుతున్న రోడ్డు విస్తరణ మరియు ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను గురువారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ సంయుక్తంగా పరిశీలించారు. జాతీయ రహదారుల అథారిటీ అధికారులతో కలిసి వారు క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని నిశితంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి విస్తరణ పనులను నిర్దేశిత గడువులోగా, అత్యంత వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులకు మరియు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన, సౌకర్యవంతమైన రవాణా వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

తదుపరి జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ.. నిర్మాణ పనులు జరుగుతున్న సమయంలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రయాణికుల రక్షణే ధ్యేయంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రమాదాల నివారణకు అవసరమైన చోట్ల సైన్ బోర్డులు, రక్షణ కంచెలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో జాతీయ రహదారుల అథారిటీ అధికారులు, జిల్లా యంత్రాంగం మరియు పోలీస్ శాఖకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీకి మద్దతుగా దేవరకొండలో కాంగ్రెస్ పార్టీ నిరసన





**ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం**

**చింతపల్లి. జులై 23 మన సాక్షి..**

టీపీసీసీ పిలుపు మేరకు, కేంద్ర ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీకి సంఘీభావంగా దేవరకొండ బస్టాండ్ ఎదురుగా భారీ ఎత్తున రాహుల్ గాంధీకి సంఘీభావం నిర్వహించారు. ఈ సందర్భంగా నేనావత్ బాలు నాయక్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత కూడా పాల్గొనిన సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మీడియాతో మాట్లాడుతూ, ఇటీవల ఢిల్లీలో జరిగిన నిరసన కార్యక్రమంలో రాహుల్ గాంధీ గారిపై జరిగిన దాడి దేశ ప్రజాస్వామ్య చరిత్రలో ఒక దురదృష్టకర సంఘటన అని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నాయకుడికి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసే హక్కు ఉందని, ఆ హక్కును కాలరాయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ పై జరిగిన దాడి ఒక్క వ్యక్తిపై జరిగిన దాడి కాదు... రాజ్యాంగంపై, ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి అని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. నెహ్రూ--గాంధీ కుటుంబం దేశ స్వాతంత్ర్యం నుంచి భారతదేశ అభివృద్ధి వరకు ఎన్నో త్యాగాలు చేసిందని ఆయన పేర్కొన్నారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఆధునిక భారత నిర్మాణానికి పునాది వేశారని, ఇందిరా గాంధీ దేశ సమగ్రత కోసం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని, రాజీవ్ గాంధీ సాంకేతిక విప్లవానికి శ్రీకారం చుట్టారని, సోనియా గాంధీ కాంగ్రెస్ పార్టీని క్లిష్ట పరిస్థితుల్లో బలోపేతం చేశారని అన్నారు. అదే వారసత్వాన్ని కొనసాగిస్తూ రాహుల్ గాంధీ రైతులు, యువత, మహిళలు, నిరుద్యోగులు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడని కొనియాడారు.

ప్రజల తరఫున ప్రశ్నించే నాయకుడిని భయపెట్టాలని, ఆయన గొంతును అణిచివేయాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఎమ్మెల్యే ఆరోపించారు. రాజకీయ విభేదాలను ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఎదుర్కోవాల్సిన ప్రభుత్వం, దాడులు మరియు కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడటం దేశానికి మంచిది కాదన్నారు. దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ కి పెరుగుతున్న ప్రజాదరణ, కాంగ్రెస్ పార్టీకి వస్తున్న అపారమైన ఆదరణను చూసి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భయపడుతోంది. అందుకే ప్రతిపక్ష స్వరాన్ని అణచివేయాలని ప్రయత్నిస్తోంది. కానీ ప్రజాస్వామ్యాన్ని ఎవరూ అణచలేరు, సత్యాన్ని ఎవరూ దాచలేరన్నా రు.

రానున్న ఎన్నికల్లో రాహుల్ గాంధీ మరియు రేవంత్ అధికారంలోకి తీసుకురావడమే మా లక్ష్యం అని అన్నారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, లౌకిక విలువలను పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని, దేశ ప్రజల కోసం రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి దేవరకొండ ప్రజల తరఫున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని తెలిపారు.

అనంతరం నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ సమస్యల నివారణకు ప్రత్యేక చర్యలు

సూర్యాపేట : జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో వాహనాల రద్దీని నియంత్రిస్తూ, ట్రాఫిక్ సమస్యలను పూర్తిగా తొలగించడం ద్వారా ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని కల్పించేందుకు పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందని జిల్లా పోలీస్ ఎస్పీ నరసింహ అన్నారు . గురువారం సూర్యాపేట కొత్త బస్టాండ్, దాని పరిసర రోడ్లను స్థానిక పోలీస్ అధికారులు, ఆర్టీసీ అధికారులతో కలిసి ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రయాణికుల భద్రతపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. సాధారణ ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా బస్టాండ్‌లోకి ఆర్టీసీ బస్సులు సజావుగా వచ్చి వెళ్లేలా ప్రత్యేక మార్గాలను (రూట్లను) ఏర్పాటు చేసుకోవాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. బస్టాండ్ చుట్టుపక్కల రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న వారు రోడ్లపైకి రాకుండా, తమ పరిధిలోనే వ్యాపారాలు చేసుకోవాలని, లేనిపక్షంలో చర్యలు ఉంటాయని అన్నారు . బస్టాండ్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ జామ్ కాకుండా స్థానిక పోలీస్, ట్రాఫిక్ సిబ్బంది ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ పర్యవేక్షించాలని ఆదేశించారు. పొరుగు ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికులకు సూర్యాపేట పట్టణంలో ప్రయాణం సురక్షితంగా, సులభంగా ఉండేలా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసు శాఖకు సహకరించాలని ఎస్పీ కోరారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ట్రాఫిక్ ఎస్ఐ యాదవేందర్ రెడ్డి , ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# వరికి ప్రత్యామ్నాయంగా ఉద్యాన పంటలు సాగు చేయాలి.

**జిల్లా ఉద్యాన అధికారి తీగల నాగయ్య**

**మద్దిరాల జులై 23 మనసాక్షి**



ఎల్ ని నో ప్రభావం మూలంగా వర్షబావ పరిస్థితి ఏర్పడే అవకాశం ఉంది కావునా వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ తోటలను, కూరగాయలు పంటను సాగు చేసి రైతులు అధిక ఆదాయం పొందాలని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి తీగల నాగయ్య కోరారు. గురువారం మద్దిరాల మండల పరిషత్ కార్యలయంలో ఎల్ నీనో పైన అన్ని గ్రామాల సర్పంచ్ లతో అవగాహనా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న అయిల్ పామ్ తోటలను సాగు చేసినట్లు అయితే రైతులు ఆర్థికశీగా అభివృద్ధి చెందవచ్చు అని అన్నారు. ఆయిల్ పామ్ తోటనాటిన నాలుగవ సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమవుతుంది అని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం బిందు సేద్యం, ఎరువులకి, అంతర పంటలకు రాయితీలు ఇస్తుందన్నారు. ఎరువులు మరియు అంతర పంటల యాజమాన్యానికి ఒక ఎకరానికి రూపాయలు 4200/- చొప్పున మొదటి నాలుగు సంవత్సరాలు ప్రోత్సాహకం గా డబ్బులు ఇవ్వబడుతుందని చెప్పారు. నమ్మకమైన నీటి వసతి గల రైతులు లాభదాయకమైన ఆయిల్ పామ్ పంటను సాగు చేసి, అధిక ఆదాయం పొందవచ్చునని తెలిపారు. ఒక ఎకరానికి దిగుబడి పది టన్నుల వరకు వస్తుందన్నారు. గ్రామాల్లో నీటి ఏద్ద డి లేకుండా చూసుకోవాలని, త్రాగునిటీ సమస్య రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎం పి డి ఓ మార్త సత్యనారాయణ రెడ్డి, డివిజన్ ఉద్యాన అధికారిణి ప్రమిత, ఏ ఓ రూహి, హెచ్ ఈ ఓ కే రాము, ఏ పి ఓ, ఈ సి, ఏ ఈ ఎం పి ఓ ల తో పాటు పలువురు సర్పంచ్ లు, పాల్గొన్నారు.

# టీపీసీసీ అధ్యక్షునిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్యాపేట జులై 23 మనసాక్షి**



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను గురువారం హైదరాబాదులోని ఆయన నివాసంలో సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. డిసిసి జిల్లా కార్యదర్శిగా ఇటీవల నియామకం అయిన షేక్ మీరా, నేరెళ్ల మధు గౌడ్, ప్రధాన కార్యదర్శిగా పెద్దిరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి లు ఆయనను కలిసి పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి పదవులు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. వారి వెంట రాష్ట్ర నాయకులు పెద్దిరెడ్డి రాజా, తండు శ్రీనివాస్ యాదవ్, అనుములపురి రవిబాబు తదితరులు ఉన్నారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.

# జవహర్ నవోదయ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

**నారాయణపేట టౌన్, జూలై 23 మనసాక్షి :-**



ప్రతిభావంతులైన గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్యను అందిస్తున్న జవహర్ నవోదయ విద్యాలయాలలో 2027--28 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశాల కోసం నిర్వహించే జవహర్ నవోదయ విద్యాలయ ఎంపిక పరీక్ష కు అర్హులైన విద్యార్థులు సకాలంలో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణకు జూలై 31, 2026 కాగా, ప్రవేశ పరీక్ష నవంబర్ 28, 2026 శనివారం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

అర్హతలు 2026--27 విద్యా సంవత్సరంలో నారాయణపేట జిల్లాలోని ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. అభ్యర్థులు 01-05-2015 నుండి 31-07-2017 మధ్య జన్మించి ఉండాలన్నారు. 3వ, 4వ తరగతులను ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో పూర్తిచేసి ఉండాలని పేర్కొన్నారు.

జవహర్ నవోదయ విద్యాలయాలు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రతిష్టాత్మక నివాస పాఠశాలలని, 6వ తరగతి నుండి 12వ తరగతి వరకు పూర్తిగా ఉచిత విద్య అందిస్తాయని తెలిపారు. విద్యార్థులకు వసతి, భోజనం, పాఠ్యపుస్తకాలు, యూనిఫాం తదితర సౌకర్యాలన్నీ ఉచితంగా కల్పించబడతాయని, సీబీఎస్ఈ విధానంలో ఆంగ్ల మాధ్యమం ద్వారా బోధన జరుగుతుందని వివరించారు. గత ఏడాది 605 మంది విద్యార్థులు దరఖాస్తులు చేసుకున్నారని, ఈ సంవత్సరం ఇప్పటివరకు 106 మంది ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నట్టు తెలిపారు.

విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసం, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక విద్య, పోటీ పరీక్షల దిశగా ప్రత్యేక శిక్షణ అందించబడుతుందని తెలిపారు. దరఖాస్తు ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్‌లోనే నిర్వహించబడుతుందని, ఎలాంటి దరఖాస్తు రుసుము లేదని స్పష్టం చేశారు. దరఖాస్తు చేసుకునే సమయంలో విద్యార్థి ఫోటో, సంతకం, ఆధార్, జనన ధ్రువీకరణ పత్రం, చదువుతున్న పాఠశాల ధ్రువీకరణ పత్రం, నివాస ధ్రువీకరణ, కుల ధ్రువీకరణ పత్రం, వికలాంగుల ధ్రువీకరణ పత్రం,అలాగే అపర్ ఐడి, పెన్ ఐడి వంటి అవసరమైన వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు 75 శాతం, పట్టణ ప్రాంత విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించబడతాయని, అలాగే ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, బాలికలు, దివ్యాంగులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజర్వేషన్లు అమలులో ఉంటాయని తెలిపారు.

అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జూలై 31లోగా అధికారిక వెబ్‌సైట్ హెచ్ టి టి పి://నవోదయ. జిఓవి. ఇన్ లేదా హెచ్ టి టి పి://సిబిఎస్ఇ ఐటీ ఏంస్.ఆర్ సి ఐ ఎల్. జి ఓ వి. ఇన్/ఎన్ వి ఎస్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అర్హులైన ప్రతి విద్యార్థికి ఈ సమాచారాన్ని చేరవేసి, దరఖాస్తు ప్రక్రియలో అవసరమైన సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులైన విద్యార్థులు ఈ అరుదైన అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకుని జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రవేశం పొందేందుకు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం ఇందుకు సంబంధించిన బ్రోచర్ను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు.

## చత్రపతి శివాజీ మహారాజ్ స్మృతి వనం నిర్మాణానికి కృషి

**నారాయణపేట టౌన్, జూలై 23 మనసాక్షి :-**



నారాయణపేట జిల్లా చరిత్రలో నిలిచిపోయేలా జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట వద్ద ఛత్రపతి శివాజీ మహారాజ్ స్మృతి వనం నిర్మాణానికి ఇక్కడి యువత... ఆయా సంఘాల పెద్దలు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు చత్రపతి శివాజీ మహారాజ్ చరిత్రను కనులకు కట్టేలా నిర్మాణ పనులు ప్రారంభించారు. కాగ గురువారం చత్రపతి శివాజీ మహారాజ్ స్మృతి వనం నిర్మాణ పనులను జిల్లా గ్రంథాలయ చైర్మన్ వార్ల విజయ్ కుమార్ నిర్మాణ కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. నిర్మాణానికి సంబంధించిన ప్లానింగ్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానన్నారు. కౌన్సిలర్ యు. మహేష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, పళ్ళ రఘు, గోపి కృష్ణ, నవీన్ తదితరులు ఉన్నారు.

## ఆలూర్‌లో సర్ నమోదు ప్రక్రియ పరిశీలన

**ఆర్మూర్,జూలై:23,మన సాక్షి**



ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆలూర్‌లో చేపట్టిన ఎస్,ఐ,ఆర్ నమోదు ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక తాసిల్దార్ నుంచి నమోదు ప్రక్రియ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బూత్ లెవెల్ ఏజెంట్లకు నమోదు వేగవంతం చేయడంపై పలు సూచనలు చేశారు. ఆలూర్ బూత్‌లో అత్యధికంగా 95% శాతం ఎస్ ఐ ఆర్ ఎన్‌రోల్మెంట్ పూర్తి చేసిన బిఎల్ఏ ఏజెంట్ లావణ్యను ఈ సందర్భంగా ఆయన శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలూర్ గ్రామ సర్పంచ్ ముక్కెర విజయ్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,బిఎల్ఓ అధికారులు, బిఎల్ఏ ఏజెంట్లు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి రాజీనామా చేయాలి

### హన్వాడ కాంగ్రెస్ నాయకుల డిమాండ్

**హన్వాడ, జులై 23, మన సాక్షి :**



దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాజీనామా చేయాలని హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజ్ ఘటనపై బాధిత విద్యార్థులకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ శాంతియుతంగా నిర్వహించిన ధర్నాపై జరిగిన చర్యలను వారు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మరియు యువతకు ఆదర్శంగా నిలిచిన కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ గారిపై దాడి చేసి అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మండిపడ్డారు. హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వి. మహేందర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురువారం మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు వేముల కృష్ణయ్య, జిల్లా మైనారిటీ సెల్ కన్వీనర్ షబ్బీర్ హుస్సేన్, జిల్లా నాయకులు టంకర కృష్ణయ్య,యాదిరెడ్డి,లింగం నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ చెన్నయ్య మాట్లాడుతూ గాంధీ కుటుంబం దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసిందని గుర్తుచేశారు. రాహుల్ గాంధీ గారిపై జరిగిన ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ప్రధానమంత్రి వెంటనే తన తప్పును అంగీకరించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో హన్వాడ గ్రామ సర్పంచ్ ఇస్నాతి సుధాకర్, నాయినోని పల్లి సర్పంచ్ నర్సిములు, తిరుమలగిరి సర్పంచ్ అనంత రెడ్డి, శంకర్ నాయక్, చందు నాయక్, దొర్రి తండా సర్పంచ్ శీను నాయక్, హత్యకుంట తాండ సర్పంచ్ లక్ష్మణ్, పాండు నాయక్,గ్రామ అధ్యక్షుడు వి.శ్రీనివాసులు ఉపసర్పంచ్ బైకని అంజమ్మ రాములు, బీసీ సెల్ అధ్యక్షులు తిరుపతయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షులు శంకర్ నాయక్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బి రాములు మాజీ ఎంపిటిసి దాసరి ఆంజనేయులు, దాసరి వెంకటయ్య, బైకని వెంకటేష్, వార్డు నెంబర్ కృష్ణయ్య గౌడ్, కావలి శ్రీను, ఇస్నాతి నర్సింలు, చంద్రయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు,వివిధ గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ నూతన కమిటీ

**నారాయణపేట టౌన్, జూలై 23 మనసాక్షి :-**



నారాయణపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ నూతన కమిటీని ఎంపిక చేశారు. తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ వారి ఆదేశానుసారం నారాయణపేట జిల్లా కమిటీ అసోసియేషన్ ఎన్నిక గురువారం స్థానిక ఎస్ఆర్ గార్డెన్ లో నిర్వహించారు. జిల్లా కమిటీ ఎన్నిక రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ పరిశీలకులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. జిల్లా కమిటీ చైర్మన్ గా బికెఆర్ ఫౌండేషన్ బాలకృష్ణారెడ్డి, అధ్యక్షులుగా జి నాగేశ్వర్ రెడ్డి, కార్యదర్శిగా సి వెంకటప్ప ,కోశాధికారిగా కథలప్పలను ఎన్నుకున్నారు. జిల్లా అడ్ హక్ బాడీ చైర్మన్ కురుమూర్తి గౌడ్, కన్వీనర్ నర్సింలు ,అబ్జర్వర్ ఎస్ వెంకటేష్ ,రాష్ట్ర పరిశీలకులు యాదయ్య గౌడ్ ,ఉమామహేశ్వర్ రెడ్డి ,చంద్రశేఖర్ ,కురుమన్న, అబ్రహంలను ఎన్నుకున్నారు. ఈ కమిటీలో ఉపాధ్యక్షులుగా జి. ఆర్ రెడ్డి ఈదప్ప సూర్య ప్రకాష్ రెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వార్ల విజయకుమార్, దామోదర్ రెడ్డి ,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వెంకు గౌడ్, సతీష్ గౌడ్,బాలరాజు, శ్రీనివాసులు, పీడీలు నర్సింలు ,రత్తయ్య ,అనంతసేన, సాయినాథ్, రమణ, రవి ,రామకృష్ణారెడ్డి ,వేణుగోపాల్ ,మీనా కుమారి ,పర్వీన్ ,విష్ణు ,రేణుక ,భీమ్ రెడ్డి, రఘు, 9వ వార్డు కౌన్సిలర్ యు మహేష్, పళ్ళరఘు, కార్తీక్ లు హాజరు అయ్యారు.

## పోచమ్మ తల్లి దేవాలయంను అద్భుతంగా నిర్మిస్తాం

### ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**గోదావరిఖని జులై 23 మన సాక్షి**



స్థానిక ప్రధాన చౌరస్తాలోని పోచమ్మ తల్లి ఆలయాన్ని ఆధునిక సదుపాయాలతో అద్భుతంగా నిర్మిస్తామని రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ తెలిపారు. గురువారం పోచమ్మ తల్లి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాదాయ శాఖ ద్వారా సుమారు రూ.40 లక్షల నిధులతో పోచమ్మ తల్లి దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా భక్తుల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ ప్రాంత ప్రజల ఆధ్యాత్మిక, విశ్వాసానికి ప్రతీక అని, భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేలా ఆధునిక సదుపాయాలతో ఆలయాన్ని అద్భుతంగా నిర్మిస్తామని తెలిపారు. పోచమ్మ తల్లి దేవాలయ నూతన నిర్మాణానికి సంబంధించిన నమూనా చిత్రాన్ని (మోడల్ డిజైన్) ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి, ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్, కార్పోరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**వెల్దండ జులై 23 మన సాక్షి:**

మండల పరిధిలోని రాచూరు గ్రామానికి చెందిన గంగాధరి రాములు బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఫుడ్ కమిషన్ చైర్మెన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మృతుని కుటుంబాన్ని పరా మార్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతు ని కురుంబానికి రూ.5 వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలోమునిసిపల్ చైర్మెన్ సత్యం మాజీ ఎంపీపి పుట్ట రామ్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపి అనిల్ కుమార్ మాజీ ఎంపీటీసీ గుత్తి వెంకటయ్య నాయకు లు నాగులు నాయక్ అంజి నాయక్ అంజి మాస్టార్ వెంకటయ్య నిరంజన్ రాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియకు అందరూ సహకరించాలి

**వెల్దండ జూలై 23 మన సాక్షి:**



ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేసి,అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. గురువారం పోతేపల్లి గ్రామంలో నిర్వహి స్తున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యంతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి, బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ఓ)లకు పలు సూచనలు చేశారు. మరో పది రోజుల్లో ఓటరు జాబితా డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. అర్హులైన ఒక్క ఓటు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా, ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. కొత్త ఓటర్ల నమోదు, పేర్ల సవరణ, చిరునామా మార్పులు, ఇతర అభ్యర్థనలను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు తెలిపారు. ఓటరు జాబితా ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రసిడెంట్లు,మాజీ ఎంపీపీ లు, తాజా మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపీటీసీలు, తాజా మాజీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

**గోదావరిఖని జులై 23 మన సాక్షి**



నగరంలో సింగరేణి ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ తెలిపారు. ఈ మేరకు గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సింగరేణి అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరిఖని చౌరస్తాలో సింగరేణి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం వర్షాకాలం కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి, సంబంధిత ప్రాంతాల్లో రహదారులను వెంటనే అభివృద్ధి చేయాలన్నారు. సింగరేణి ఖాళీ క్వార్టర్ల పరిసరాల్లో పెరిగిపోయిన చెట్లు, పొదలను తొలగించాలని, ఖాళీ క్వార్టర్లు అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రాలుగా మారకుండా తగిన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజలకు సురక్షితమైన వాతావరణం కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్జీ-1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ తో పాటు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ధర్మారం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఏసిపి జి కృష్ణ,

**ధర్మారం జులై 23 మన సాక్షి**



ధర్మారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఏసిపి జి కృష్ణ, ప్రతి సంవత్సరం లాగానే తనిఖీ చేయడం జరిగింది అని అన్నారు, ధర్మారం పోలీస్ స్టేషన్ నేరాల నియంత్రణగా , శాంతి భద్రతలు, సివిల్ వివాదాలు, పై అడిగి తెలుసుకున్నారు, విలేజ్ పోలీస్ ఆఫీసర్ ను ప్రతి గ్రామంలో అన్ని విషయాలపై అవగాహన ఉండాలని అన్నారు, ఈ కార్యక్రమంలో సిఐఎస్ఐ సిబ్బంది పాల్గొన్నారు,

## పంట బీమా అమలయ్యే వరకు బిజెపి పోరాటం కొనసాగిస్తాం

**ఊర్కొండ, జులై 23,మన సాక్షి**



రాష్ట్రంలో అర్హులైన ప్రతి రైతుకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన అమల యువకులకు భారతీయ జనతా పార్టీ పోరాటం పాపము అని బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి స్పష్టం చేశారు. పంట బీమా పథకాన్ని రాష్ట్రంలో తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఊరుకొండ మండల కేంద్రంలో గురువారం తాసిల్దార్ యూసుబ్ అలీ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రకృతి విపత్తులు పట్టణ నష్టాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు పంట బీమా పథకం ఎంతో రక్షణ కల్పిస్తుందని అన్నారు రైతులకు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి జ్ఞాపకం లేకుండా ఫసల్ బీమా పథకాన్ని వెంబడి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు మండల అధ్యక్షులు మాజీ అధ్యక్షు లు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.